@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
బుధవారం
16 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :75
పేజీలు : 12 వెల : 5/-
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
91-8522888459 9515342857



# పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



# యూపీఐపై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్టంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై
# ప్రభుత్వం కసరత్తు

- నేడు అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం
- అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- అసెంబ్లీలో కొనసాగనున్న చర్చల్లో 22ఏపై స్పష్టత ఇచ్చేందుకు సీఎం సిద్ధమైనట్లు తెలుస్తోంది.
- భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం




హైదరాబాద్

22-ఏ నిషేధిత భూముల జాబితాపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తోంది. రేపు అసెంబ్లీలో 22-ఏ భూముల అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నందున సీఎం పలువురు మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంసీహెచ్‌ఆర్డీ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. 22-ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రజలు, భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి అర్హమైన భూములను జాబితా నుంచి తొలగించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే - మిగతా 11లో



# పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



# మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ.2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గరన్న రాహుల్



# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

- కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి : కేటీఆర్
- 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి
- ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు..
- భూ 'హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలి
- అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి.

## ఆ భవనాల పునరుద్ధరణకు
# సాయం చేయండి

- ప్రిన్స్ ఆగా ఖాన్-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉంది
- వీరి ఆధ్వర్యంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరణ
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం
- 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు



హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సహకరించాలని అగాఖాన్ ఫౌండేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5తో సీఎం సమావేశం అయ్యారు. అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందన్న రేవంత్ రెడ్డి కుతుబ్ షాహీ టూంబ్స్ వంటి వారసత్వ సంపద పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని గుర్తు చేసుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. - మిగతా 11లో



# మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

# అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు.. తీవ్రంగా స్పందించిన చైనా

- అంతరిక్షంలో ఆయుధాలు మోహరించడంపై అమెరికాను తీవ్రంగా విమర్శించిన చైనా
- తమ వద్ద కక్ష్యలో ఆయుధాలు ఉన్నాయని అమెరికా అంగీకరించిన నేపథ్యంలో ఈ పరిణామం
- అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలు ఆపాలని వాషింగ్టన్‌కు బీజింగ్ డిమాండ్
- స్పేస్‌లో ఆయుధ పోటీని తాము వ్యతిరేకిస్తున్నామని చైనా విదేశాంగ శాఖ స్పష్టం
- చైనా, రష్యాలు కూడా అంతరిక్ష ఆయుధాలను అభివృద్ధి చేస్తున్నాయని ఆందోళన



## సంపాదకీయం

# అనవసర వివాదాలతో బ్రిక్స్

ఢిల్లీ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక గాలా డిన్నర్ మెనూ ప్రస్తుతం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. ప్రపంచ దేశాల అధినేతలను ఆహ్వానించి ఇచ్చిన ఈ విందులో పూర్తిగా శాకాహార వంటకాలను మాత్రమే వడ్డించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు ప్రారంభించారు. దేశంలో సుమారు 80 శాతం మంది మాంసాహారులే ఉన్నారంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఈ విందులో సాంప్రదాయ భారతీయ రుచులను ప్రతిబింబించేలా మిల్లెట్లు, వివిధ ప్రాంతీయ వెజిటేరియన్ వంటకాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రదర్శించింది. ప్రసిద్ధి చెందిన రకరకాల శాఖాహార వంటకాలతో పాటు ప్రత్యేక డిజర్టను ఈ మెనూలో చేర్చారు. అయితే అంతర్జాతీయ అతిథుల కోసం ఏర్పాటు చేసిన ఈ విందులో కేవలం శాఖాహారానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడంపై రాహుల్ గాంధీ పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు.రికార్డు కోసం చెబుతున్నా.. 80 శాతం మంది భారతీయులు మాంసాహారులే. భారతీయ నాన్-వెజ్ ఆహారం చాలా రుచికరంగా ఉంటుంది.. నా సోదరి ప్రియాంక చేసే చోలే భటూరే లాగానే అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఒక ఫొటోను షేర్ చేస్తూ సెటైర్లు వేశారు. అంతర్జాతీయ వేదికలు , సదస్సుల సమయంలో భారతదేశపు గొప్పతనాన్ని, విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ఆహార మెనూ ఉన్నప్పటికీ, దీనిపై కాంగ్రెస్ పార్టీ అనవసరమైన వివాదం సృష్టిస్తోందని అధికార బీజేపీ మండిపడింది.కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తదితర బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బ్రిక్స్ దేశాల అధినేతలకు వడ్డించిన ఆహారంపై కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం నమ్మశక్యంగా లేదని, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భారతీయ శాకాహార వంటకాలను విదేశీ అతిథులు ఎంతో ఆస్వాదించారని అంటున్నారు. దేశం గర్వించదగిన అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి, కేవలం డైనింగ్ టేబుల్ మెనూపై వివాదం రాజేయడం విపక్షాల సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని కమలనాథులు విమర్శిస్తున్నారు. మరో వైపు బ్రిక్స్ దేశాల మధ్య మరింత లోతైన సహకారం అవసరమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు రెండో, చివరి రోజు ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యవహారాలను శక్తి ఆధారంగా నిర్దేశించే విధానం సరికాదంటూ 'బలవంతుడిదే రాజ్యం అనే తర్కం చెల్లదని, దానిని చాలా కాలం క్రితమే విస్మరించి ఉండాల్సింది' అని అన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ, సాంకేతిక ప్రతిభకు సంబంధించి ఐదు కార్యక్రమాలను జిన్‌పింగ్ ప్రకటించారు. కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంచేందుకు బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ప్రత్యేక ఏఐ సదస్సులు, శిక్షణ కోర్సులు నిర్వహించాలని సూచించారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో బ్రిక్స్ ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని చైనా ప్రతిపాదించింది. వచ్చే ఏడాది బ్రిక్స్ సేవల వాణిజ్య ఫోరమ్‌ను చైనాలో నిర్వహించనున్నట్లు తెలిపింది. డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యదేశాల సమన్వయాన్ని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. సైన్స్, టెక్నాలజీలో మరింత అభివృద్ధి కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, గ్లోబల్ సౌత్ దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ దేశాలు ఉపయోగించుకుని సరఫరా గొలుసులను పరిరక్షించాలని, సమగ్ర మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించిన జిన్‌పింగ్.. 'నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్లు లేని కూడలి లాంటిది. అక్కడ గందరగోళం. అస్తవ్యస్త పరిస్థితులు దాదాపు ఖాయంగా ఉంటాయి' అని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ పాలనను సమిష్టిగా కాపాడాలని గ్లోబల్ సౌత్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న పశ్చిమాసియా పరిణామాలపై బ్రిక్స్ దేశాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. ఎలాంటి అంతర్జాతీయ సమస్యనైనా సైనిక చర్యల ద్వారా పరిష్కరించలేమని పేర్కొన్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలే ప్రధాన మార్గాలని తేల్చిచెప్పాయి.ఏకపక్ష సైనిక చర్యలకు వ్యతిరేకంగా బ్రిక్స్ దేశాలు తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం అన్ని దేశాలు దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చాయి.మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్యం, నిర్ణయాధికార వ్యవస్థల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. భద్రతా మండలి సంస్కరణల అంశాన్ని బ్రిక్స్ సదస్సులో భారత్ మరోసారి బలంగా ప్రస్తావించింది.భారత్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో 'మానవాభివృద్ధే ప్రథమం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం' అనే దృక్పథానికి ప్రాధాన్యం ఇచ్చారు. బ్రిక్స్ కూటమి విస్తరిస్తున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అంశాలపై మరింత దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఆర్థిక ప్రగతితో పాటు ఆరోగ్యం, ఆహార భద్రత, ఇంధన భద్రత, ప్రజల సంక్షేమం వంటి అంశాలను కూడా అభివృద్ధిలో కీలక భాగాలుగా చూడాలని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపైనా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి వైఖరిని ప్రకటించాయి. ప్రపంచ సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, ఆహార-ఇంధన భద్రతను పెంచడం వంటి అంశాలపై సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి.అలాగే సభ్య దేశాల మధ్య స్థానిక కరెన్సీల వినియోగం ద్వారా వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ రంగంలో సహకారాన్ని మరింత పెంచడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు.

# ఆహార నిర్వేదం



ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారం అత్యంత ముఖ్యం. జీవులు ప్రాణాలు నిలుపుకోవ డానికి ఆహారం అవసరం. సరైన ఆహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఆహారం మితిమీరినప్పుడు, ఆహారంలో శుచి శుభ్రతలు లోపించినప్పుడు ఆరోగ్యం వికటించి నానా వ్యాధులూ కలుగుతాయి. 'ఆహార సంభవో వస్తుః రోగాస్చాహార సంభవాః' అని మన తొలి ఆయుర్వేద గ్రంథం 'చరక సంహిత' చెబుతోంది. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూలమనే అవగాహన మనవాళ్లకు చరకుడి కాలం నుంచే ఉండేది. దాదాపు అదే కాలంలో పాశ్చాత్య ప్రపంచంలోనూ ఆహారంపై ఈ అవగాహ ఉండేది. 'మనం బతకడం కోసం తినాలి, తినడం కోసం బతకడం కాదు' అని రోమన్ తత్త్వవేత్త సిసిరో చెప్పాడు. ఆరోగ్య స్పృహతో ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా, జిహ్వాచాపల్యం మనిషికి గల నానా బలహీనతల్లో మొదటి వరుసలో ఉంటుంది. జిహ్వాచపలురను తిండిపోతులుగా జనాలు ఆడిపోసుకుంటారు గాని, వారు మాత్రం తమను తాము భోజనప్రియులుగా ప్రకటించుకుంటూ ఉంటారు. సుష్టుగా షడ్రసోపేతమైన భోజనాన్ని ఆరగించడాన్ని భోజనప్రియులు 'ఉదరపూజ'గా అభివర్ణి స్తారు. 'పొట్టతో వాదించడం చాలా కష్టం. దానికి చెవులు ఉండవు' అని గ్రీకు తత్త్వవేత్త ప్లూటార్క్ భోజనప్రియత్వాన్ని గురించే చమత్కరించాడు.

నాగరికతలకు మునుపు మనుషులు కూడా మిగిలిన జంతుజాలం మాదిరిగానే దొరికినదేదో తింటూ బతికేవారు. ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటు పాకకళ అభివృద్ధి చెందింది. పాకకళతో పాటు రుచులు మరిగిన నోటికి జిహ్వాచాపల్యం, భోజన ప్రియత్వం పెరుగుతూ వచ్చాయి. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూల మనే సంగతి మనుషులకు అనుభవపూర్వంగా తెలిసివచ్చింది. ఆహార మహిమ బోధ పడిన తర్వాత ఆయుర్వేదం సహా రకరకాల ప్రాచీన వైద్యవిధానాలు అభివృద్ధి చెందాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికీ ఒక ఆహార సంస్కృతి ఉంటుంది. ఆహార సంస్కృతి ఆ ప్రాంత అస్తిత్వంలో అవిభాజ్య భాగంగా ఉంటుంది. అందుకే ప్రపంచంలోని ఏ భాషకు చెందిన సాహిత్యంలోనైనా ఆహార వర్ణన కనిపిస్తుంది. తెలుగు సాహిత్యానికి సంబంధించి మన ఆహార వైవిధ్యాన్ని గ్రంథస్థం చేసిన పూర్వకవులలో శ్రీనాథుడు అగ్రగణ్యుడు. 'శృంగార నైషధం'లో శ్రీనాథుడు ఎన్నో వంటకాలను వర్ణించాడు. వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రాసిన చాటువుల్లోనూ శ్రీనాథుడు ఆ ప్రాంతాల్లోని ఆహార వైవిధ్యాన్ని వర్ణించాడు. జిహ్వకు హితవైన వాటిని పొగిడాడు, నోటికి వెగటైన వాటిని వెటకరించాడు. తెలుగు కవులలో అన్నమాచార్యుడు, శ్రీకృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దన వంటివారు కూడా తమ కవిత్వంలో ఆహార వైవిధ్యాన్ని, వైభవాన్ని కళ్లకు కట్టారు.

భారతీయుల తొలి పాకశాస్త్ర గ్రంథం 'పాకదర్పణం'. దీని అసలు గ్రంథకర్త ఎవరో తెలీదు గాని, కర్తృత్వాన్ని పురాణ పురుషుడైన నల మహారాజుకు ఆపాదించారు. 'భుజ్యతే యేన యత్నేన/ తస్యారోగ్యం భవేద్ధ్రువమ్/ వాతజం పిత్తజం రోగం/ శ్లేష్మజం హన్తి సర్వదా' అని-- అంటే, ఇందులో వివరించిన ఆహార పదార్థాలను భుజించేవారికి వాత పిత్త కఫ జనిత రోగాలన్నీ నశిస్తాయని 'పాకదర్పణం' ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. 'పాకదర్పణం' కేవలం వంటల పుస్తకం మాత్రమే కాదు, ఇది ఆరోగ్యశాస్త్ర గ్రంథం కూడా! ఆహార పదార్థాల్లోని షడ్రుచుల గురించి; భక్ష్య భోజ్య లేహ్య చోష్య పేయాది పంచభక్ష్యాల గురించి; అష్టవిధ ఆహార దోషాల గురించి; వంటచేసే పాచకునికి ఉండ వలసిన లక్షణాల గురించి; రుతువులకు అనుగుణంగా తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి విపులంగా వర్ణించిన గ్రంథమిది. ఆనాటి జనాలు ఆరోగ్యసూత్రాలను పాటిస్తూనే ఆహారాన్ని ఆస్వాదించేవారు. ఆహారకల్తీ బెడద ఉండేది కాదు. ఈనాటి జనాల్లో ఆరోగ్య స్పృహ పెరిగినా, బయట దొరికే ఆహార పదార్థాల్లో ఏవి కల్తీవో, ఏవి మంచివో గుర్తించలేని పరిస్థితి ఉంది. ప్యాకెట్లలో దొరికే ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి చేటు కలిగించే చక్కెర, ఉప్పు, కొవ్వులు వంటి పదార్థాలు ఏమేరకు వాడుతున్నారో తెలియజెప్పే హెచ్చరిక లేబుల్స్‌ను తప్పనిసరిగా ముద్రించాలని భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆహార తయారీ సంస్థలను ఆదేశించాల్సిన దుఃస్థితి దాపురించింది.

# పండుగే కాదు పలువురికి జీవనాధారం

## వినాయక చవితి వస్తే వారికి 3 నెలలు పండుగే



గణేశ్ పండుగ అంటేనే ఎక్కడలేని సందడి. హైదరాబాద్‌లో అయితే ఇది ఇంకాస్త ఎక్కువగానే కనిపిస్తుంది. విగ్రహాలు తయారు చేయడం నుంచి పండ్లు, పూలు, పూజా సామగ్రి విక్రయించే వారి వరకూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుంది వినాయక చవితి. నవరాత్రి ఉత్సవాలంటే వీరందరికీ పెద్ద పండుగే. ప్రతి గల్లీలో రంగురంగుల వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇవి ఇంత అందంగా తయారవడం వెనక ఎంతో మంది కళాకారుల శ్రమ ఉంది. పండుగకు 6 నెలల ముందు నుంచే తయారీ పనులు మొద లుపెడతారు. 3 నెలల పాటు చేతి నిండా పని ఉంటుంది. ఈ విగ్రహాల తయారీ కోసం వివిధ రాష్ట్రాలకు చెందిన కళా కారులు హైదరాబాద్ నగరానికి వచ్చి ఉపాధి పొందుతారు. ఖైరతాబాద్, బాలాపూర్, ధూల్?పేట ప్రాంతాలు ఇందుకు అడ్డాలు. ఇక మండపాలు వేసే వారు, డెకరేషన్ చేసే వారికీ గణేశ్ పండుగ చెప్పుకోదగ్గ ఆదాయాన్ని అందిస్తుంది.

### పొరుగు రాష్ట్రాల కళాకారులకూ ఉపాధి

వినాయక చవితి అనగానే గుర్తుకు వచ్చేవి విగ్రహాలే. ఖైరతాబాద్, బాలాపూర్‌లలో భారీ విగ్రహాలను ప్రతిష్ఠిస్తుంటారు. 9 రోజుల పాటు ఉత్సవాలు చేస్తారు. ఈ రెండు ప్రాంతాల్లోనే కాదు. నగరంలో చాలా చోట్ల విగ్రహాలు కొలువుదీరతాయి. ఇప్పుడైతే గల్లీకి రెండు, మూడు మండపాలు వెలుస్తున్నాయి. మరి ఈ స్థాయిలో విగ్రహాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? స్థానికంగానే కాదు, ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వచ్చిన కళాకారులు ఇక్కడ గణేశుడి విగ్రహాలు తయారు చేస్తుంటారు. నెలల తరబడి ఇదే పనిలో నిమగ్నమై ఉంటారు. వినాయక చవితికి 6 నెలల ముందే పనులు మొదలవుతాయి. డిజైన్స్ నిర్ణయించు కోవడం, వాటికి మౌల్డ్స్ తయారు చేసుకోవటం, ముడి సరకు తెప్పించటం వరకు ఈ ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుంది. ఈ మొత్తం ప్రాసెస్‌లో ఒక్కో పనికి ఒక్కో నైపుణ్యం అవసరం. అందుకే వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు హైదరాబాద్‌లోనే మకాం వేసి, రాత్రింబవళ్లు శ్రమిస్తూ వేలాది విగ్రహాలకు రూపమిస్తున్నారు.

### ఎన్నో రంగాల వారికి జీవనోపాధి

నగరంలో వినాయక విగ్రహాల తయారీకి కేరాఫ్ ధూల్?పేట. ఏ గల్లీ చూసినా కళాకారులే. ఇక్కడ తయారయ్యే ప్రతి విగ్రహం వెనుక ఎంతో మంది శ్రమ కనిపిస్తుంది. మట్టి సేకరించే వాళ్లు, శిల్పులు, ఫినిషింగ్ చేసే కళాకారులు, పెయింటర్లు, అలంకరణ చేసే వారు. ఇలా అందరూ తలా ఓ చేయి వేస్తేనే ఇంత అందమైన విగ్రహాలు తయారవుతాయి. ఇక వీటిని ఓ చోట నుంచి మరో చోటకు తరలించే వాహనదారులు, కూలీలకూ ఉపాధి లభిస్తుంది. మండపాల నిర్మాణ కార్మికులు, విద్యుత్ సిబ్బంది, పూల వ్యాపారులు, పూజా సామగ్రి విక్రయించే వారికీ చేతి నిండా పని దొరుకుతుంది. గణేశుడు ఒక్కడే కానీ ఆయనపై ఆధారపడి జీవించే కుటుంబాలెన్నో ఉన్నాయి. పెద్ద వ్యాపారుల నుంచి ప్రతిమలు కొనుగోలు చేసి విక్రయించే చిరు వ్యాపారులు వారం రోజుల ముందు నుంచి పనిలో నిమగ్నమైతారు.

### ప్రతి ఇంట్లో కళాకారులు!

హైదరాబాద్ నగరంలో తయారయ్యే విగ్రహాలు ఇక్కడికే పరిమితం కావు. చాలా వరకూ పొరుగు రాష్ట్రాలకూ తరలిపోతుంటాయి. ముంబయి తరవాత అంత పెద్ద తయారీ కేంద్రం హైదరాబాద్‌లోనే ఉంది. అదే ధూల్‌పేట్. 25 అడుగుల భారీ విగ్రహాలే కాదు. ఒక్క అడుగు పరిమాణంలో ఉన్న విగ్రహాలూ ఇక్కడ తయారు చేస్తుంటారు. పండుగకు నెలల ముందే ఇక్కడ విగ్రహాల తయారీ పనులు ఊపందుకుంటాయి. ఇక్కడ ప్రతి ఇంట్లో కళాకారులు ఉంటారంటే అతిశయోక్తి కాదు. తరతరాలుగా ఇదే కళను నమ్ముకున్న వారున్నారు.

గణేశ్ పండుగ సీజన్‌లో ఇక్కడ అడుగుపెడితే చాలు ఇంటికో షెడ్డులో విగ్రహ తయారీ కొనసాగుతూనే ఉంటుంది. ఇక్కడి నుంచే కొన్ని వేల విగ్రహాలు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటాయి. చాలా మంది వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. ముందుగానే బుకింగ్స్ చేస్తుంటారు. తక్కువ ధరల్లోనే ఇక్కడ విగ్రహాలు లభిస్తుండడమే అందుకు కారణం. పండుగ దగ్గర పడే కొద్దీ ఆర్డర్లు పెరుగుతాయి. పని గంటలు పెరుగుతాయి. కళాకారుల ఆదాయం కూడా పెరుగుతుంది. "ధూల్‌పేటలో కూడా ఇప్పుడు ముంబయి తరహాలో విగ్రహాలు తయారు చేయిస్తున్నాం. కస్టమర్లు కూడా విగ్రహం ఫినిషింగ్ బాగుందని అంటున్నారు. ఇక్కడి వినా యక విగ్రహాలంటే దేశమంతా ఫేమస్. కర్ణాటక, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్?, ఒడిశా, గుజరాత్? రాష్ట్రాలకు తీసుకె ళ్తారు. మేము ఈ సీజన్‌లో కష్టపడితే లాభాలు వస్తాయి"

### ఖైరతాబాద్ బడా గణేశుడి తయారీ

నగరంలో వినాయక చవితి అంటే గుర్తుకొచ్చేది ఖైరతాబాద్ బడా గణేశ్. నగర వ్యాప్తంగా ఎన్ని విగ్రహాలు ఉన్నా సరే ఖైరతాబాద్ గణేశుడు మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. నగర వాసులే కాదు. రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి దర్శిం చుకుంటారు. నవరాత్రుల్లో రోజుకు లక్షకు పైగా భక్తులు వస్తా రని అంచనా. ఏటా ప్రత్యేక సందేశంతో భక్తులకు దర్శనమిచ్చే ఆయన రూపం అంత ప్రత్యేకమైంది మరి. పూర్తి పర్యావరణ హితంగా, అందంగా ఈ గణేశుడిని తీర్చిదిద్దుతారు.

### తొంభై రోజులు కళాకారులు శ్రమిస్తారు

ఖైరతాబాద్ గణపతి భారీ రూపం వెనుక శ్రమ కూడా భారీగానే ఉంటుంది. ఈ విగ్రహాన్ని తయారు చేయడం సాధారణ విషయం కాదు. ముందుగా నమూనా సిద్ధం చేయడం, కట్టెలతో షెడ్డు వేయడం, మట్టితో విగ్రహాన్ని తీర్చిదిద్దడం ఇలా ఒక్కో దశకు ఎంతో సమయం పడుతుంది. మూడు నెలల పాటు రోజూ 30 మందికి పైగా కళాకారులు పని చేస్తుంటారు. పండుగ దగ్గరపడే కొద్ది పని చేసే వారి సంఖ్య పెరుగుతుంది. రోజు 80కి పైగా కార్మికులు శ్రమిస్తుంటారు.

### 45 రోజుల ముందు నుంచే మండపం పనులు

నగరంలో మరో ప్రధాన గణపతి బాలాపూర్ గణేశుడు. అందరు గణపతులు రూపంలో ప్రత్యేకంగా ఉంటే బాలాపూర్ గణేశుడు మాత్రం మండపం, లడ్డూ వేలంతో ప్రత్యేకంగా నిలుస్తాడు. బాలాపూర్ లడ్డు ఏటా రూ.లక్షలు పలుకుతుంది. పోటీ పడి మరీ వేలం పాడతారు. లడ్డూ దక్కించుకోవడం అనేది హోదాగా భావిస్తారు. ఇక ఏటా సరికొత్త ఆలోచనతో రకరకాల ఆలయాల రూపాల్లో మండపాలను నిర్మిస్తూ భక్తులను ఆకట్టుకుంటారు. లడ్డూ వేలం రోజున బాలాపూర్‌లో కనిపించే సందడి అంతా ఇంతా కాదు.

వేలం పాటలో పాల్గొనే వారి నుంచి భక్తుల వరకు భారీగా తరలివస్తారు. బాలాపూర్ పరిసరాలు జనసంద్రంగా మారతాయి. మండపాన్ని నెలన్నర ముందు నుంచే 60కి పైగా కార్మికులు రేయింబవళ్లు శ్రమించి తయారు చేస్తారు. మళ్లీ బాలాపూర్‌లో సెట్?ను అతికించటానికి 15 రోజులు 50కి పైగా కార్మికులు శ్రమించాల్సి ఉంటుంది. ఆగమన్ నుంచి నిమజ్జన్? దాకా ఎంతో మందికి ఇక్కడ ఉపాధి లభిస్తుంది. "దాదాపు పండుగకు రెండు నెలల ముందే మండపం సెట్? గురించి చర్చిస్తాం. అందరం కలిసి ఓ నిర్ణయానికి వచ్చాక పనులు ప్రారంభిస్తాం. ముందుగా సెట్? విడి భాగాలు గోదాంలో తయారు చేస్తారు. ఇందుకోసం 60 నుంచి 70 మంది కళాకారులు రోజూ పనిచేస్తారు. మళ్లీ ఇక్కడ సెట్? భాగాలను అమర్చేందుకు 30 నుంచి 40 మంది పనిచేస్తారు" మట్టి విగ్రహాల తయారీ కొంచెం కష్టం ఒకప్పుడు అందమైన వినాయక విగ్రహాలు కావాలంటే అవి పీవోపీతోనే సాధ్యం అనుకునే వారు. ఈ మధ్య కాలంలో ప్రజల్లో అవగాహన పెరిగి చాలా మంది మట్టి వినాయకుల వైపు మళ్లుతున్నారు. పీవోపీ విగ్రహాల తరహాలోనే మట్టి ప్రతిమలు కూడా మంచి ఫినిషింగ్‌తో ఆకర్షణీ యంగా లభిస్తున్నాయి. మట్టి గణపతులకు ఆదరణ పెరుగుతోంది. వీటి తయారీ పీవోపీ విగ్రహాల తయారీ కంటే కష్టమైంది. సరిగా ఎండకపోయినా, మంచి మట్టిని ఉపయోగించక పోయినా అనుకున్న స్థాయిలో విగ్రహం తయారు అవ్వదు. అందుకే కళాకారులు ప్రత్యేక శ్రద్ధతో వీటిని తయారు చేస్తుంటారు. ఈ కళాకారులకూ మార్కెట్ బాగానే ఉంటోంది.

### ఈ పండగంటే భక్తే కాదు ఉపాధి కూడా

ఆగమన్, నిమజ్జన్‌లో వాహనాలు, మండపాల దగ్గర పెట్టే డీజేలు ఇతర సౌండ్ బాక్సులు, బ్యాండ్ ఇలా ఎంతో మంది వినాయకుడి పండుగతో ఉపాధి పొందుతున్నారు. పూలు, పండ్లు, పూజా సామగ్రికి ఈ సమయంలో గిరాకీ ఎక్కువగానే ఉంటుంది. మొత్తంగా ఖైరతాబాద్ నుంచి బాలాపూర్ వరకు దూల్‌పేట్ నుంచి నగరంలోని ప్రతి వీధి మండపం వరకు వినాయకుడి రూపం వెనుక ఎంతోమంది కళాకారుల కష్టం ఉంటుంది. అందుకే గణేశ్? పండుగ అంటే భక్తికి మాత్రమే ప్రతీక కాదు. కళకు గౌరవం ఉపాధికి ఊతం కూడా.

# వరంగల్ సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

**- చరిత్రను వక్రీకరించి జాతీయవాదుల త్యాగాలను మరుగునపెట్టే కుట్రలను బీజేపీ సహించదు.**

**- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.**

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, ఆ రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని "తెలంగాణ విమోచన దినోత్సవం"గా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారి సూచనలతో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి అధ్యక్షతన వరంగల్ చౌరస్తా కె. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ప్రింట్ ఀ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జలగం రంజిత్ రావు, కుసుమ సతీష్, సిద్ధం నరేష్ గార్లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నిజాం నిరంకుశ పాలన నుంచి భారతదేశంలో విలీనం కావాలనే జాతీయవాదుల ఆకాంక్షతో సాగిన విమోచన ఉద్యమాన్ని, ఆ తరువాత కూడా కొనసాగిన కమ్యూనిస్టుల సాయుధ పోరాటంతో పూర్తిగా కలిపేయడం అంటే చరిత్రను కలగాపులగం చేయడమే కాకుండా, నిజాం వ్యతిరేకంగా భారత జాతీయ భావజాలంతో పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులను అవమానించడమే అని వారు మండిపడ్డారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక చరిత్ర కూడా సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయినట్లు నమోదు చేసింది.

"సెప్టెంబర్ 17ను 'విలీన దినం', 'ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చడం ద్వారా చరిత్రలోని అసలు భావాన్ని పలుచన చేయలేరు. పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు" అని వారు అన్నారు.

ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు.

"ప్రజా పాలన పేరుతో చారిత్రక దినోత్సవాన్ని మరుగునపరచే ప్రయత్నం చేయడం ప్రజా పాలన కాదు---చరిత్రపై రాజకీయ ప్రయోగం. తెలంగాణ విమోచన చరిత్రను ప్రజల నుంచి దాచే ప్రయత్నాలు ఎంత చేసినా అవి సఫలం కావు" అని వారు అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం 2024 నుంచి సెప్టెంబర్ 17ను "ప్రజా పాలన దినోత్సవం"గా నిర్వహిస్తున్నట్లు







అధికారికంగా ప్రకటించింది.

సాయుధ పోరాటాన్ని విమోచన ఉద్యమానికి ప్రత్యామ్నాయంగా చూపడం సరికాదు

తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులు, పేదలు, సామాన్య ప్రజలు చేసిన త్యాగాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ చేయదని, అయితే ఆ చరిత్రను ఆధారంగా చేసుకుని సెప్టెంబర్ 17 విమోచన ఘట్టానికి మొత్తం కీర్తిని ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టబెట్టడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే అని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు సాగిన ప్రత్యేక రాజకీయ-సామాజిక ఉద్యమం. తెలంగాణ ప్రభుత్వ విద్యా పాఠ్యాంశాల్లో కూడా 1946--51 తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు; అదే సమయంలో 1946లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత గణతంత్రంలో విలీనం చేయాలని ఉద్యమించినట్లు పాఠ్యాంశాలు పేర్కొంటున్నాయి.

"సెప్టెంబర్ 17, 1948తో నిజాం పాలన అంతమైంది. కానీ కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఆ తరువాత కూడా కొనసాగింది. అంటే ఈ రెండు చారిత్రక పరిణామాలను ఒకే ఉద్యమంగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసం?" అని వారు ప్రశ్నించారు.

కమ్యూనిస్టుల చరిత్రలోని అసౌకర్యకరమైన అధ్యాయాలను కూడా ప్రజలకు చెప్పాలి

సెప్టెంబర్ 17 తరువాత కూడా కమ్యూనిస్టు సాయుధ పోరాటం కొనసాగిన విషయాన్ని దాచిపెట్టి, తెలంగాణ విమోచనకు తమ పోరాటమే ఏకైక కారణమని చెప్పడం చరిత్రను తమ రాజకీయ సిద్ధాంతానికి అనుగుణంగా మలచడమేనని వారు విమర్శించారు.

కమ్యూనిస్టు పార్టీ అంతర్గత పత్రాలు, చారిత్రక రచనల ప్రకారం 1950--51లో జూ× ప్రతినిధులు సోవియట్ నాయకత్వంతో, స్టాలిన్‌తో చర్చలు జరిపారు. అనంతరం 1951 అక్టోబర్‌లో తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా విరమించారు. ఈ పరిణామాలపై కమ్యూనిస్టు వర్గాల్లోనే భిన్నమైన చారిత్రక వివరణలు ఉన్నాయని వారు గుర్తుచేశారు.

"తమకు అనుకూలమైన చరిత్రను మాత్రమే చెప్పి, మిగిలిన చరిత్రను పాతిపెట్టే రోజులు పోయాయి. తెలంగాణ ప్రజలు మొత్తం చరిత్రను తెలుసుకోవాలి. నిజాన్ని చెప్పడానికి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని వారు అన్నారు.

పరకాల, బైరాన్‌పల్లి వంటి వీరగాథలు పాఠ్యాంశాల్లో ఉండాలి. తెలంగాణ విముక్తి కోసం ప్రాణత్యాగాలు చేసిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య ప్రజల వీరగాథలను పాఠ్యపుస్తకాలలో సమగ్రంగా చేర్చాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు.

పరకాల, బైరాన్‌పల్లి వంటి ఘటనలు కేవలం గత చరిత్ర కాదు---తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలు. నేటి యువతకు నిజాం నిరంకుశత్వం, రజాకార్ల దమనకాండ, జాతీయవాదుల ప్రతిఘటన, భారత సైన్యం నిర్వహించిన చర్య, హైదరాబాద్ భారత యూనియన్‌లో చేరిన పరిణామాలను వాస్తవ ఆధారాలతో బోధించాల్సిన అవసరం ఉందన్నారు.

నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో పత్రికా రచయితలు, సామాజిక కార్యకర్తలు, జాతీయవాదులు, రైతులు, సాధారణ ప్రజలు వివిధ రూపాల్లో పోరాడారని చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం పాలన 1948 సెప్టెంబర్ 17 వరకు కొనసాగి, ఆ తరువాత భారత యూనియన్‌లో భాగమైనట్లు అధికారిక జిల్లా చరిత్ర కూడా నమోదు చేస్తోంది.

బీజేపీ డిమాండ్లు

1. సెప్టెంబర్ 17ను అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలి.
2. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం---రెండింటి చరిత్రను వేర్వేరుగా, వాస్తవ ఆధారాలతో పాఠ్యాంశాల్లో చేర్చాలి.
3. పరకాల, బైరాన్‌పల్లి తదితర చారిత్రక ఘటనలను నేటి తరానికి తెలియజేయాలి.
4. నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తించి అధికారికంగా స్మరించాలి.
5. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం, ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టిపడేయడం మానుకోవాలి.

"తెలంగాణ విమోచన చరిత్ర ఎవరి సొత్తూ కాదు. అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చరిత్ర. సెప్టెంబర్ 17ను మరుగునపరచాలని కాంగ్రెస్ చూసినా, తమ సిద్ధాంతానికి అనుగుణంగా చరిత్రను మార్చాలని కమ్యూనిస్టులు చూసినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. చరిత్రను చరిత్రగానే చెప్పాలి---రాజకీయ రంగులు పులమకూడదు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే" అని వారు స్పష్టం చేశారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి పొనుగోటి వెంకట్ రావు, ఐ.టి ఇంచార్జీ ఆడెపు వెంకటేష్, మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు బైరి మురళీకృష్ణ, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, బైరి శ్యాంసుందర్, బండి సాంబయ్య యాదవ్, సంగని జగదీశ్వర్, అంబాల రాంగోపాల్, గోగీకర్ అనిల్, జిల్లా మోర్చా అధ్యక్షులు టెకుమట్ల రేణుక, మదాసు రాజు, కూచన క్రాంతి కుమార్, విట్టల్ దాసు బోరహ, మహమ్మద్ రఫీ, రేపల్లె స్వర్ణజ, కొమకుల నాగరాజు, సుంకరి రాజు గార్లు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**--మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి**

**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని శ్మశాన వాటికలు, సమాధి స్థలాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు మంత్రికి ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అత్యంత జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతమని, అనేక పాత, కొత్త కాలనీలు విస్తరించి ఉన్నాయని తెలిపారు.

నియోజకవర్గంలోని పలు శ్మశాన వాటికలు, సమాధి స్థలాలు ఏళ్ల క్రితం ఏర్పాటు కావడంతో సరైన నిర్వహణ లేక అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలు అంతిమ



సంస్కారాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సమస్య మరింత భారంగా మారుతోందని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

శ్మశాన వాటికల్లో ప్రహరీ గోడలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, సీసీ రోడ్లు, అంతర్గత మార్గాలు, కుటుంబ సభ్యులు వేచి ఉండేందుకు షెడ్లు, వెయిటింగ్ హాళ్లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆధునిక విద్యుత్, గ్యాస్ ఆధారిత దహన వాటికలు, దహన వేదికల ఆధునీకరణ, పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరిగేలా శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాలతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి నిధులు మంజూరు చేయాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికల అభివృద్ధి, ఆధునీకరణకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేసి, ప్రహరీ గోడలు, షెడ్లు, ఆధునిక దహన వాటికలు, నీరు, విద్యుత్, లైటింగ్ తదితర సౌకర్యాల ఏర్పాటుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ అంశంపై సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## అన్నపూర్ణ కాలనీ పార్కులో గణనాథునికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

**- అన్నపూర్ణ కాలనీ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**

**నాచారం సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నపూర్ణ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన శ్రీ గణనాథునికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అన్నపూర్ణ కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, విట్టల్ యాదవ్, రమేష్ గౌడ్, బొట్టు యాదగిరి, ఆశు, శ్రీధర్, స్పైస్ సత్తి, టింకు, కౌశల్, స్వామి యాదగిరి, రవి, రమేష్, అశోక్, శ్రావణ్, అమీర్, ఖాదర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## చామన్ పెల్లి గ్రామంలో బాలల సంరక్షణ సమితి కొరకు కమిటీ సమావేశం ఏర్పాటు

**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 15 (మన మీ వార్త)**



మండలంలోని చామన్ పల్లి గ్రామంలో బాల సంరక్షణ సమితి కొరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న 30 మంది సభ్యులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ అయిట్ల లక్ష్మీ సుదర్శన్ మాట్లాడుతూ క్రాఫ్ వారు పనిచేస్తున్న గ్రామాలలో బాలల స్నేహ గ్రామంగా ఎప్పుడు ఉండాలంటే కొనసాగాలంటే కమిటీలు బలోపేతం కావాలి బాలల రక్షణ కమిటీ సభ్యులు బాలలకు తెలియని విషయాలను తెలియజేస్తూ వారికి కావలసిన రక్షణ సంరక్షణ అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బాలల పంచాయతీ బాలలు ప్రతినెల కమిటీ సమావేశం ఏర్పరచుకొని సమస్యలను చర్చించుకోవాలని చర్చించిన అంశాలను బాలల రక్షణ కమిటీ సభ్యులకు తెలియజేస్తూ వారి సూచనలు సలహాల మేరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని వాటిని పరిష్కరించుకోవాలని అలా మనం ఎప్పుడైతే క్రమం తప్పకుండా చేయగలుగుతామో అప్పుడే మన గ్రామాన్ని బాలల స్నేహ గ్రామంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగాసాగర్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి కార్యకర్త, ఆయాలు పాల్గొనడం జరిగింది.

## ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ మర్రిచెట్టు వద్ద ఘనంగా గణనాధునికి పూజా కార్యక్రమాలు







**చిలుకా నగర్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలుకనగర్ డివిజన్ మర్రిచెట్టు వద్ద నవయుగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 16 అడుగుల భారీ గణనాథునికి విగ్రహ దాత, డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో చిలుకనగర్ డివిజన్ ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నవయుగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వినతి





**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):**

ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ, చిల్కానగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కోరారు. ఈ మేరకు మంగళవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఆమెకు వినతిపత్రం అందజేశారు. సాయిరాం నగర్ కాలనీలోని పలు సీసీ రోడ్లు, ఇందిరా నగర్ కాలనీలోని సీసీ రోడ్డు, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రధాన రహదారి, బ్యాంక్ కాలనీ శివాలయం నుంచి సాయిరాం నగర్ కాలనీ వైపు వెళ్లే రహదారి, చిల్కానగర్ బొడ్రాయి ఎదురుగా ఉన్న వీధులు, కుమ్మరికుంట రోడ్ నంబర్ 3లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఇప్పటికే మంజూరైన పనులకు టెండర్లు పిలవకుండా జాప్యం జరుగుతోందని, వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ రాధిక గుప్తా సానుకూలంగా స్పందించారు. మంజూరైన పనులకు వెంటనే టెండర్లు పిలవాలని ఎస్సీ రమేష్ బాబును ఆదేశించారు. బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయాలని సూచించారు. నూతన సీసీ రోడ్ల టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం.. నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు

**హైదరాబాద్** : తెలంగాణ ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది.

## పీచర గ్రామంలో డ్రైడే ఫ్రైడే



లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 15 (మన మీ వార్త)

మండలంలోని పిచర గ్రామంలో ఎన్ సీవీబీడీసీ ( నేషనల్ సెంటర్ ఫర్ వెక్టార్న్ బార్న్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రాం) లో భాగంగా డ్రై డే ఫ్రైడే నిర్వహిస్తూ కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కొరకు వర్షాకాలంలో వ్యాధులను అరికట్టడానికి డ్రై డే ఫ్రైడే అత్యంత సులువైన మరియు ప్రభావవంతమైన మార్గమని పరిసరాలలో ఉన్న నీటి పూర్తిగా ఖాళీ చేసి వాడుకునే ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమమె డ్రై డే ఫ్రైడే అని దీని యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలను తెలపడం జరిగిందని, ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ఘనంగా గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలు

**భక్తులను ఆకట్టుకుంటున్న భారీ పరమశివుని ప్రతిమ, అద్భుతమైన మండపం అలంకరణ**





**ఉప్పల్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలు తొలిరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. గణనాథుని మండపాన్ని అద్భుతమైన అలంకరణలతో తీర్చిదిద్దడంతో పాటు భారీ ఎత్తున ఏర్పాటు చేసిన పరమశివుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉత్సవాల తొలిరోజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ఉప్పల్ భగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగాయత్ నివాసితులు, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 15, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు కళాశాల ప్రినిపాల్ డాక్టర్ ఎన్.కృష్ణమోహన్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు.

కళాశాలలో.. ప్రభుత్వ వైద్య కళాశాలలో నాలుగు ప్రొఫెసర్ పోస్టులు, ఏడు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, 51 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే 15 ట్యూటర్ ఉద్యోగాలు, ఆరు సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి డీఎంఈ నుంచి ఆదేశాలు అందాయని పేర్కొన్నారు. ఆయా పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడానికి అనుమతి లభించిందన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను ప్రభుత్వ వైద్య కళాశాల పనిదినాల్లో సాయంత్రం 4 గంటల్లోపు నిర్దేశించిన తేదీల్లో అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఈనెల 22వ తేదీన ఉదయం 10.30కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఖాళీలు, వేతన వివరాల కోసం కళాశాల వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## కలెక్టరేట్?లో మట్టిగణనాథుడికి భక్తితో పూజలు



(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 15, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

వినాయక చవితి సందర్భంగా కలెక్టరేట్ లో మట్టిగణనాథుడిని ప్రతిష్ఠించారు. మంగళవారం అదనపు కలెక్టర్ భుజంగరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు పూజలు నిర్వహించారు.

**పాల్గొన్న ఉద్యోగులు**

గణనాథుడికి ప్రత్యేక పూజల్లో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్వో గీత పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ పూజలో పాల్గొనగా, వేద బ్రాహ్మణులతో సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్?లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని కృపతో అంతటా శాంతి సౌభాగ్యాలు సమకూరాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

-- బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర





ఉప్పల్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):

తెలంగాణ విమోచన చరిత్రకు సముచిత గుర్తింపు కల్పించడంతో పాటు, సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం సమర్పించారు. డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు, విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు శాశ్వతంగా గుర్తుండేలా చేయాలని బీజేపీ నాయకులు కోరారు. తెలంగాణ చరిత్రను భద్రపరిచేందుకు, విమోచన ఉద్యమానికి తగిన గౌరవం కల్పించేందుకు తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహాన్ని "స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్"గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్రను ప్రతిబింబించేలా మ్యూజియంలు, స్మృతి కేంద్రాలు, అమరవీరుల స్మారక స్థూపాలను ఏర్పాటు చేయాలని, విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా పొందుపరచాలని కోరారు. అలాగే విమోచన ఉద్యమానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను అనుసంధానిస్తూ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు, విమోచన చరిత్రకు సముచిత గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మార్నేని ఫణీంద్ర అన్నారు. ఈ దిశగా తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ షామీర్‌పేట్ ధర్మారెడ్డి, సీనియర్ నాయకులు బలవంత చారి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, కోశాధికారి దువ్వల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి పరమేశ్వర్ రెడ్డి కృషి కాలనీల సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు





ఉప్పల్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):



ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్‌లోని తన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు మంచినీటి సమస్య, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలపై పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఓల్డ్ రామంతాపూర్ చిన్న జెండా వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బొద్దుపల్లి సంతోష్ కుమార్, సభ్యులు సతీష్ కుమార్, అల్లాడి రాము యాదవ్, శంభు లింగం, రంజిత్ రెడ్డి తదితర కార్యవర్గ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్ రామంతాపూర్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 15, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-




దేశం గర్వించదగ్గ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ పీవీ రాజేశ్వర్‌రావు సూచించారు. ఇంజినీర్స్ డేను నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు.

**మంచిపేరు తేవాలి**

పీవీ రాజేశ్వర్ రావు కళాశాలలోని నార్త్ బ్లాక్ సమావేశ మందిరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒక డిప్లొమా ఇంజినీర్?గా నిబద్ధతతో పనిచేసి భారతరత్న అవార్డు తీసుకునే స్థాయికి ఎదిగారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కష్టపడి బాగా చదివి కళాశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. నిజామాబాద్ పాలిటెక్నిక్ రాష్ట్రంలోనే ఉన్నతస్థానంలో ఉందన్నారు. కార్యక్రమం గౌరవ అతిథి పంచాయతీరాజ్ ఎస్ఈ రాథోడ్ శంకర్ మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్న ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్నారు. తాను కూడా ఇదే కళాశాలలో చదువుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది విశ్రాంత ఇంజినీర్లకు ఘనంగా సన్మానించారు.

**ఉత్తమ విద్యార్థులకు సన్మానం**

పాలిటెక్నిక్ బ్రాంచ్ టాపర్లు అయినా ఆరుగురు విద్యార్థులకు మెడళ్లు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, బిగాల కృష్ణమూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్?ఛార్జి ప్రిన్సిపల్ రాజన్న, పూర్వ విద్యార్థుల సంఘం సహా అధ్యక్షుడు కేఎల్వీ రమణ, ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, సంయుక్త కార్యదర్శి పోలాస సత్యనారాయణ, వినోద్ కుమార్, బాబా శ్రీనివాస్, కృష్ణమూర్తి, నరేష్ కుమార్, హరికృష్ణ, వీరేశం, గంగాధర్, రషీద్ భాయ్, సయ్యద్, రచ్చ నర్సయ్య, భూమయ్య, విశ్రాంత ప్రిన్సిపల్ నాగయ్య, ప్రకాష్ రావు, నాయుడు సుబ్బారావు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 15, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్? అన్నారు. నగరంలోని సీపీఐ జిల్లాశాఖ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు.

**17న బహిరంగ సభను సక్సెస్ చేయాలి..**

సుధాకర్ మాట్లాడుతూ.. ఈనెల 17న నాంపల్లి గ్రౌండ్స్‌లో జరిగే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలను స్మరిస్తూ ఈనెల 11వ తేదీ నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినాన్ని అధికారికంగా జరుపుతున్నప్పటికీ ఈ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరుతున్నామన్నారు. ఈ ప్రెస్?మీట్?లో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వై.ఓమయ్య, సీపీఐ జిల్లా నాయకులు పి.హన్మాండ్లు, ప్రసాద్, గోవర్ధన్, రాధా కుమార్ పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలకు సుప్ర ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదం పంపిణీ

వెంకట్ రెడ్డి నగర్, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సుప్ర ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో గణేష్ మండపాలకు లడ్డూ ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్, కామాక్షిపురం, శ్రీనివాస్ పురం, రామ్ రెడ్డి నగర్, సత్యా నగర్, బాలకృష్ణ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ప్రసాదం అందించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సుప్ర ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్‌కు నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని..



పటాన్ చేరు సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :

పటాన్చెరు జెపి కాలనీ డివిజన్ల పరిధిలోని వినాయక మండపాలను దర్శించుకుని.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కోరారు.

## బొజ్జ గణపయ్యను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్పల్లి సెప్టెంబర్ 15 మన మీ వార్త



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దర్శించుకున్నారు. ఉత్సవాల తొలిరోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి దివ్యదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 51 సంవత్సరాలుగా ఎటువంటి విరామం లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ఒకే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భక్తి భావాన్ని తరతరాలకు అందిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాకుండా, ఐక్యత, సేవా భావం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే గొప్ప వేదికలని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కూకట్‌పల్లి వినాయక భక్త బృందం సభ్యులను ఆదర్శంగా తీసుకుని, వారి ఐక్యత, ఓర్పు, సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా పొందాలని రాజేశ్వరరావు గారు పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భక్తి, ధర్మం, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలను తొలగించి, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడైన బొజ్జ గణపయ్యను ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఖబర్దార్ హమార ప్రసాద్

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 15



అంబేద్కర్ గారిని తక్కువ చేసి మాట్లాడిన హమర ప్రసాద్ దిష్టిబొమ్మను స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు తదనంతరం మిడిదొడ్డి రాజు మాట్లాడుతూ..అంబేద్కర్ గారిని తక్కువ చేసి మాట్లాడితే తొక్కి సంపుతం బిడ్డా నువ్వు నీ ఆలోచనలు మార్చుకో లేకపోతే రాష్ట్రంలో ఎక్కడ కనపడ్డా దలిత బహుజనులు నిన్ను ఉరికిచ్చుకుంటా తంతారు ఖబర్ధార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ దలిత ఎస్సి, ఎస్టి ,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌకూర్‌ను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

- రూ.9.18 కోట్ల డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం -- మైనంపల్లి హనుమంత్ రావు కృషి...

కౌకూర్ సెప్టెంబర్ 15: (వార్త ప్రతినిధి)





మేడ్చల్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్, కౌకూర్ లో తెలంగాణ డైనమిక్ మాస్ లీడర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు కింది బస్తీ ప్రాంతాన్ని సందర్శించి, ప్రారంభం కానున్న బాక్స్ డ్రైన్ పనుల పరిస్థితిని పరిశీలించారు. కౌకూర్ ప్రాంతాన్ని, ఇక్కడి కాలనీలను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో భారీ డ్రైనేజీ పనులకు ఇప్పటికే అనుమతులు మంజూరయ్యాయని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు.

**ప్రస్తుతం ప్రారంభం కానున్న పనుల్లో:**

- కింది బస్తీ బాక్స్ డ్రైన్ -- రూ.2.50 కోట్లు
- ప్రియదర్శిని ఎన్‌క్లేవ్‌లోని వఇఅర్అఅస్త్ర నాలా నుంచి వెన్‌రాగ్ వరకు -- రూ.4.30 కోట్లు
- వెన్‌రాగ్ ఎన్‌క్లేవ్ నుంచి ఓం శ్రీ గ్రాండ్ వరకు -- రూ.2.38 కోట్లు

మొత్తంగా రూ.9.18 కోట్ల డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.

ఈ సమస్యలన్నింటినీ గత ఏడాది తుడిమెళ్ల మల్లికార్జున్, స్థానిక ప్రజలతో కలిసి మైనంపల్లి హనుమంత్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులకు అవసరమైన సహకారం అందించారని పేర్కొన్నారు.

అదేవిధంగా విల్లా ఆర్కిడ్స్, జనప్రియ, ప్రశాంత్ విహార్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ.20 కోట్లకు పైగా విలువైన డ్రైనేజీ పనులు ప్రస్తుతం బడ్జెట్ ప్రక్రియలో ఉన్నాయని మల్లికార్జున్ తెలిపారు. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వరద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ పనులు కీలకమని అన్నారు.

"కౌకూర్ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, ఇంత భారీ ప్రాజెక్టులను సాధించడం మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వం వల్లే సాధ్యమవుతోంది. ప్రజా ప్రయోజనాల కోసం ఇలాంటి పెద్ద పనులను ముందుకు తీసుకెళ్లగలిగే నాయకుడు మైనంపల్లి హనుమంత్ రావు గారు" అని తుడిమెళ్ల మల్లికార్జున్ అన్నారు.

అనంతరం మైనంపల్లి హనుమంత్ రావు కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని సందర్శించారు. మోడల్ మార్కెట్‌ను ప్రజా ప్రయోజనాల కోసం కాపాడేందుకు ఆయన అందించిన సహకారానికి కౌకూర్ ప్రజలు సంతోషంతో ఘన స్వాగతం పలికి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జితేంద్రనాథ్ , మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మహిపాల్ రెడ్డి , చిత్ర గోకుల్ , బొడ్డి శ్రీనివాస్ యాదవ్ , గోకుల్ , అల్లి మల్లేష్ , పండు , వేణు గౌడ్ , సత్తి రెడ్డి , నరేందర్ రెడ్డి , శివరాజ్ , శ్రవణ్ , ఆసిఫుల్ల ఖాన్ , సయ్యద్ అస్లాం , మహేష్ యాదవ్ , కిరణ్ , అనురాధ , పుష్ప , వాణి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

# బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

- రూ.24,510 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

సెప్టెంబర్ 15 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తి మండలం హక్కింపేట గ్రామ పరిధిలోని హక్కింపేట డ్యామ్ సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో దేవసోత్ దశరథ్, మల్లారెడ్డి నవీన్‌రెడ్డి, ఎండీ హుస్సేన్, దొడ్ల వినోద్, మల్లబోయిన గణేష్, పాశం మాణిక్‌రెడ్డి, గాండ్ల రాజు ఉన్నారు. వారి నుంచి రూ.24,510 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో జూదం, బొమ్మా బొరుసు, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జూదం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పలు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టవిరుద్ధ జూదం, బెట్టింగ్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

# బీరప్పగడ్డ డివిజన్‌లో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం






- సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్ నుంచి చిల్కానగర్ 'టి' జంక్షన్ వరకు రూ.1.40 కోట్లతో రోడ్డు నిర్మాణం

బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 15 ( మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ డివిజన్‌లో నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో, డివిజన్ అధ్యక్షులు ఆకిటి రాగం రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ పనులు ముందుకు సాగుతున్నాయి. సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్ నుంచి చిల్కానగర్ 'టి' జంక్షన్ వరకు (వార్డు నంబర్ 24, బీరప్పగడ్డ, ఉప్పల్ సర్కిల్-9) నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.140 లక్షల అంచనా వ్యయంతో నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. తమ చిరకాల కోరిక నెరవేరుతున్నందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సహకరించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి, కృషి చేసిన ఆకిటి రాగం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్, జగదీష్, జంగయ్య, సాయిలు, శ్రవణ్, పల్లె రమేష్, సోను, మహాలక్ష్మి, సురేంద్ర, సుబ్బారావు, నవాబ్, రాము, బాబు, దుర్గ, టైలర్ బాలరాజ్, నాగరాజు, భాస్కర్ రెడ్డి, జానీ, శరత్, మణి, శైలు, రాజేష్, వంశీ, ఫహీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ.. సీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 15, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. సీపీఐ మావోయిస్టు సీనియర్ అండర్ గ్రౌండ్ క్యాడర్? డివిజన్ కమిటీ సభ్యురాలు పోలీసుల ఎదుట లొంగిపోయింది.

**జనజీవన స్రవంతిలో..**

మావోయిస్టు కమిటీ సభ్యురాలు నక్క సుశీల అలియాస్? రాణి అలియాస్? లత లలిత రేలా జ్యోతి అలియాస్? మాధవి అలియాస్? శ్వేత నిజామాబాద్ పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మంగళవారం మీడియా సమక్షంలో వివరాలు వెల్లడించారు. మావోయిస్ట్? ఎడ్యుకేషన్ డిపార్ట్?మెంట్? కమిటీ సభ్యురాలు, డీవీసీ ఛత్తీస్?ఘడ్ ఏరియా సభ్యురాలైన నక్క సుశీల బోధన్?లోని శంకర్ నగర్? కాగా.. ఆమె తండ్రి నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్?గా పనిచేసేవారు. అక్టోబర్ 2005లో ఆయన గుండెపోటుతో మరణించారు. సుశీల చిన్నప్పుడే తల్లి కమల అనారోగ్యంతో మృతి చెందింది. సుశీల 1985లో హైదరాబాద్?లోని నారాయణగూడలో మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశారు. 1985 నుంచి 1987 వరకు, ఇంటర్మీడియట్ అలాగే 1987 నుంచి 1990 వరకు డిగ్రీ విద్యను హైదరాబాద్?లోని నాంపల్లి ఉన్నత విద్య వనిత జూనియర్ కాలేజీలో డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం బీఈడీ కూడా చేశారు.

**అనంతరం మావోయిస్టుగా..**

హైదరాబాద్ లో డిగ్రీ చదువుతున్న సమయంలో ఆమెకు బంధువైన సురేంద్ర ద్వారా దివంగత రామ్మోహన్?రావు పరిచయమయ్యారు. ఆయన సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూ సిద్ధాంతాలు కలిగి ఉండడంతో సుశీల ఆకర్షితురాలైంది. ఆమె 1990లో నల్గొండ జిల్లా కమిటీ ఏసీఎం అయిన సుంకర రామ్మోహన్?రావును వివాహం చేసుకున్నారు. అనంతరం ఫిబ్రవరి 1992లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూలో చేరారు. 2001లో నల్లమల అడవిలో జరిగిన ఎదురు కాల్పుల్లో రామ్మోహన్ రావు మరణించారు. ఆ తర్వాత 2004లో ఆమె ఎస్?సీఎం సామలును వివాహం చేసుకున్నారు. ఛత్తీస్ గడ్ అటవీప్రాంతంలో 2006లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన మరణించారు. అయితే తెలంగాణకు చెందిన అజ్ఞాత మావోయిస్టు కార్యకర్తలు అందరూ జనజీవన స్రవంతిలో చేరాలని ప్రభుత్వం చేసిన సూచన మేరకు నక్క సుశీల సైతం జనజీవన స్రవంతిలో కలిసినట్లు సీపీ వెల్లడించారు.



# అంబేద్కర్ ను అవమాన అవమానపరిచిన హమార ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి

**- హుజురాబాద్ అఖిలపక్ష జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన**

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 15**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను అవమానపరుస్తూ ఒక కల్పిత గాంధీగా వర్ణిస్తూ పుస్తకాన్ని రిలీజ్ చేయబోతున్న దళిత ద్రోహి హమారా ప్రసాద్ యొక్క దుశ్చర్యను ఖండిస్తూ అంబేద్కర్ కూడలి వద్ద అతని దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనను వ్యక్తం చేసి నారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ దళిత ద్రోహి అమరా ప్రసాద్ చేస్తున్న తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని కల్పిత గాంధీ పుస్తక ఆవిష్కరణను నిలిపివేయాలని హెచ్చరించినారు ఒకవైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచ జ్ఞానిగా యుఎన్ఓ గుర్తించి లండన్ లో అతని విగ్రహాన్ని ప్రతిష్టించగా హమారా ప్రసాద్ నీవు చేస్తున్నటువంటి వ్యాఖ్యలు ఎంతవరకు సరియైనవో ఒక్కసారి ఆలోచించుకోమని ఖబర్దార్ బిడ్డ అని ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ



నాయకులు హెచ్చరించినారు మనువాద ముసుగులో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కించపరచడం అంటే భారత ప్రజలను కించపరచడమేనని ఇట్టి చర్యను సుమోటో కింద భావించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసినారు లేనిచో హుజురాబాద్ లో మొదలైన ఈ నిరసన కార్యక్రమము హైదరాబాదు వరకు కొనసాగకుండా చూడవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికారపక్షంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజాప్రతినిధుల పైన ఉందని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు గుర్తు చేసినారు అదేవిధంగా హమారా ప్రసాద్ దళితుడిని అనే సోయి మరిచి పోయి దళిత బిడ్డయి ఉండి భారత రాజ్యాంగ నిర్మాత దళిత ముద్దుబిడ్డ అంబేద్కర్ ను కల్పిత గాంధీగా వాఖ్యానం చేయడమే కాకుండా పుస్తకాన్ని రిలీజ్ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో తగిన పరిణామానికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా అఖిలపక్షాల ప్రజాసంఘాల జెఏసి నాయకులు మరొకసారి డిమాండ్ చేసినారు. ఈ యొక్క శాంతియుత నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచందర్ బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్దన్ సందేల వెంకన్న తాళ్లపల్లి రమేష్ ఇప్పకాయల సాగర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు కొలిపాక క్రాంతికుమార్ కన్నెబోయిన జంపయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు కౌన్సిలర్ బోరగాల మొగిలి ఇల్లందుల సమ్మయ్య స్వేరో నాయకులు ఆకిన పెల్లి ప్రవీణ్ కుమార్ గడప రాజు తునికి వసంత్ శనిగరం రవి పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జలమండలి రీడర్ కిరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రూ.2 లక్షల ఆర్థిక సహాయం

**కూకట్పల్లి సెప్టెంబర్ 15 మన మీ వార్త**

జలమండలిలో రీడర్ గా పనిచేస్తున్న కిరణ్ మృతి చెందిన విషయం తెలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను కూడా తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగం పోతుందనే మనస్థాపంతోనే కిరణ్ గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ మహానగరంలో జలమండలిలో సుమారు 5000 మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారిలో 673 మంది రీడర్లను తొలగిస్తామని జలమండలి శాఖ ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. 23 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన కిరణ్, కుటుంబాన్ని ఎలా పోషించాలనే ఆందోళనతోనే ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

ఎన్నికల సమయంలో జలమండలిలో జీతాన్ని రూ. 19,500 కు పెంచుతామని ఇంటింటికీ తిరిగి హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా జీతాలు పెంచకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేయడం సిగ్గుచేటని విమర్శించారు. జలమండలి కాంట్రాక్టు ఉద్యోగులకు ఎండీ అశోక్ రెడ్డి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రక్షణ కల్పించకపోతే సీఎం రేవంత్ రెడ్డి జలమండలి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ లో కాంట్రాక్టు ఉద్యోగులను కాంగ్రెస్



ప్రభుత్వం వేధిస్తున్నా, బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజలు, ఉద్యోగులు ఎవరూ మనస్థాపం చెందవద్దని, రాబోయే రోజుల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి,సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు

# భూ రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని వసంతపూర్ గ్రామంలో మంగళవారం భూ రీసర్వే ప్రక్రియపై గ్రామసభ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీసర్వే ద్వారా భూ హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రీసర్వే ప్రక్రియలో రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే సమయంలో రైతులు అధికారులకు సహకరించాలని, భూ వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు



రీసర్వేకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అనంతరం వరంగల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఫీల్డ్ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో కలిసి రీసర్వే ప్రక్రియను పరిశీలించి, భూముల సరిహద్దులు, సర్వే వివరాల నమోదు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, భూ వివరాల



నమోదులో ఖచ్చితత్వం పాటించాలని అధికారులకు సూచించారు. రీసర్వే ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా స్పష్టమైన భూ రికార్డులు రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, ఏడి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, వరంగల్, ఖిలా వరంగల్ తహసీల్దార్లు శ్రీకాంత్ ,ఇక్బాల్,తో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ సమగ్ర వివరాలను నమోదు చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్ (జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ )అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్ లో భాగంగా ప్రభుత్వ నిర్దేశించిన విధంగా సమగ్ర వివరాలను నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమాల అమలు తీరుపై పశు సంవర్ధక శాఖ అధికారులు, కార్యక్రమాల అమలు కమిటీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో పశుసంవర్ధక రంగానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నిర్దేశిత లక్ష్యాల సాధనపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్‌లో



భాగంగా పశువుల నమోదు, టీకాల కార్యక్రమం, రైతుల ఆధార్ ను అనుసంధానం చేయడం , పశు వైద్యాశాలల మ్యాపింగ్ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పథకాల ప్రయోజనాలు అందే సహాయ సహకారాలు, ప్రోత్సాహకాలు జిల్లాకు పూర్తిస్థాయిలో అందాలంటే నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించే దిశగా



అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వివరాల నమోదును వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్, కమిటీ ప్రతినిధులు జడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, విజయ డెయిరీ డీడీ ధనరాజ్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంహెచ్వో డాక్టర్ రాజేష్, పశు వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి హనుమకొండ బస్టాండ్ మీదుగా లోకల్ బస్సులు

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

**-టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ భవానీ ప్రసాద్**



హనుమకొండ: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వరంగల్ కాజీపేట మధ్య మంగళవారం నుండి అదనంగా లోకల్ బస్సులు హనుమకొండ బస్టాండ్ మీదుగా నడపనున్నట్లు వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్ తెలిపారు. 1డీ పేరుతో ప్రతిరోజు 46 ట్రిప్పులను తిప్పడం జరుగుతుందని ఆయన వివరించారు. వరంగల్ నుండి హనుమకొండ చౌరస్తా, హనుమకొండ బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, బాలసముద్రం, అదాలత్ మీదుగా కాజీపేటకు పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాజీపేట నుండి అదాలత్, బాలసముద్రం, కాళోజీ కళాక్షేత్రం, అశోక జంక్షన్ ,హనుమకొండ చౌరస్తా మీదుగా వరంగల్ కు ఈ బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని హనుమకొండ సెంట్రల్ బస్టాండ్ నుంచి దూర ప్రాంతాలకు బస్సులు ఉండడం వలన వాటిని అనుసంధాన పరిచే క్రమంలో 1డీ బస్సులను నడపడం జరుగుతుందని వివరించారు. వరంగల్-కాజీపేట రైల్వే ప్రయాణికులు కూడా హనుమకొండ బస్టాండ్ కు రావడానికి కాస్త ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తాము గ్రహించామని దీనికి అనుగుణంగా 1డీబస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరిన్ని ట్రిప్పులు పెంచడానికి కూడా ప్రయత్నిస్తామన్నారు. గతంలో తిరుగుతున్నట్లుగానే మరికొన్ని లోకల్ బస్సులు పెట్రోల్ పంపు, పబ్లిక్ గార్డెన్ ద్వారా కూడా నడుస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకొని ఆర్టీసీని మరింతగా ఆదరించాలని ఆర్ఎం కోరారు.

## జాతీయ ఇంజినీర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



జాతీయ ఇంజినీర్స్ డే సందర్భంగా జిల్లాలోని ఇంజినీర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సేవలు అందించడంలో ఇంజినీర్లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశ ప్రఖ్యాత ఇంజినీర్, భారతరత్న గౌరవ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూల మాల సమర్పించి ఘనంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారి తో పాటు సంబధిత జిల్లా ఇంజినీర్లు పాల్గొన్నారు.

## హన్మకొండ అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**- కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి**

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



కుడా పరిధిలో చే పట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం కావాలని కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు.



మంగళవారం కుడా కార్యాలయం లో అభివృద్ధి పనుల పురోగతి మీద సంబంధిత అధికారులతో కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కుడా పరిధిలో చేపట్టిన వరంగల్ బస్ స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్, వేయి స్తంభాల గుడి అభివృద్ధి పనులు, ఉనికి చర్ల, హన్మకొండ చౌరస్తా రీ డెవలప్మెంట్ , ఔటర్ రింగ్ రోడ్, చీం గ్రీనరి మొదలగు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు .భూ సేకరణ చేయాలిసి ఉన్న అభివృద్ధి పనులకు సంబందించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశం లో కుడా పి ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ రవి

**మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ )ప్రక్రియలో భాగంగా హనుమకొండ న్యూరాయపుర లోని 78వ పోలింగ్ కేంద్రంలో నో మ్యాపింగ్, అనామాలీస్ జాబితాలోని ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన విచారణ కేంద్రంలో కొనసాగుతున్న విచారణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనామాలీస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు, నోటీసుల జారీ, ఇప్పటి వరకూ ఎంతమంది ఓటర్లు ధ్రువ పత్రాలు సమర్పించారు, ఎన్ని విచారణ చేశారు, ఇంకా ఎన్ని చేయాల్సి ఉందనే వివరాలను ఏఈఆర్వోలు, బీఎల్వోలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాబితాలోని ఓటర్లు సమర్పించిన ధ్రువ పత్రాల విచారణ ప్రక్రియను పరిశీలించారు. విచారణ ప్రక్రియకు హాజరైన ఓటర్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ మ్యాపింగ్ కాని, అనామాలీస్ జాబితాలో ఉన్న ఓటర్ల ధ్రువ పత్రాల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాబితాలో ఉన్న ఓటర్లు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటర్ల జాబితాలో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏఈఆర్వో/తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఏఈఅర్వో నాగరాజు, బీఎల్వో సూపర్వైజర్ కవిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

## జనగామ కొత్త చేయూత పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ పొడిగింపు

మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లాలో కొత్త చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 16, 2026 సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా వరుసగా ప్రభుత్వ సెలవులు ఉండటంతో, అర్హులైన లబ్ధిదారులకు అవకాశం కల్పించే ఉద్దేశంతో దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీని పొడిగించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 16, 2026 సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమర్పించాలని కోరారు.

## మహబూబాబాద్ మండలం, పట్టణంలో అమనగల్, బలరాం తండా, 16వ వార్డు,

గుమ్మడూరు లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ సవరణ కార్యక్రమం

మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే అందించిన నోటీసులు, స్వీకరించిన ఓటరులకు నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాలను స్వయంగా తనిఖీ చేసి బూతు లెవల్ అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం కమిషన్ సూచించిన నిబంధనలు, షెడ్యూల్, సూచనల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో నీ గ్రామపంచాయతీ, వార్డులు, మున్సిపల్ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూతు లెవల్ అధికారులు, సూపర్వైజర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది ఓటరు మ్యాపింగ్, కానీ వారికి సమస్యలు ఉన్నవారికి నోటీసులు అందించి సంబంధిత (11) రకాల గుర్తింపు కార్డులతో వారికి కేటాయించిన తేదీలలో హాజరై ఓటరు జాబితాలో తమ పేరు నిర్ధారణ చేసుకోవడం తమ బాధ్యత అని అన్నారు.
ప్రభుత్వ సెలవు దినాలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరిగిందని ఇంకాను ఎవరైనా మ్యాపింగ్ చేసుకొని వారు ఉంటే స్వచ్ఛందంగా వచ్చి తక్షణమే మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
తద్వారా పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయడం కోసం ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డబుల్ ఓటింగ్, చనిపోయిన వారు, షిఫ్ట్ అయినవారు, మార్పులు, చేర్పులు, కొత్తగా ఓటరు నమోదు, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.
ఇంకా సమయం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమకు అందిన నోటీసుల ద్వారా తెలియపరచిన సమాచారాన్ని తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటును భద్రపరచుకోవాలన్నారు.
ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

## వివిధ గణేష్ మండపాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్

పటాన్ చేరు సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :



వినాయక చవితి సందర్భంగా అమీన్‌పూర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మండపాలను బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ సందర్శించారు. ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో మాణిక్ యాదవ్ ఆత్మీయంగా మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, జ్ఞానం, శుభం మరియు విజయానికి ప్రతీకగా గణపతిని భక్తులు ఆరాధిస్తారని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, ఐకమత్యం మరియు సోదరభావాన్ని చాటుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్, లో ఉద్యోగ మేళ

మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

డి.ఆర్.డి.ఏ-ఈ.జి.యం.యం మహబూబాబాద్ జిల్లా ద్వారా గ్రామీణ ప్రాంత యువతి, యువకుల నుండి ICICI Bank ప్రైవేట్ సంస్థలో రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాలకై NIIT (National Institute of Information Technology) ఆద్వర్యంలో తేది. 18/09/2026 ఉ. 10:30 గం, లకు నలంద డిగ్రీ కళాశాల, ౼జ బస్ స్టేషన్ ప్రక్కన, మహబూబాబాద్ నందు ఆన్ లైన్ పరీక్ష మరియు ముఖా-ముఖీ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయబడునని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. మధుసూధనరాజు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా జిల్లాలలో ఉన్న 150 ఖాళీలకు గాను సంస్థలోని ఏ బ్రాంచి లోనైన పనిచేయుటకు ఏదైనా డిగ్రీ విద్యార్హతతో 25 సం, రాల లోపు స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని ఎంపిక అనంతరం న్యూ డిల్లీ లో 15 రోజులు ఉచిత శిక్షణ తో పాటు వసతి ఉంటుందని కావున అర్హత మరియు ఆసక్తి గల జిల్లా గ్రామీణా ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా లేదా రెజ్యూంతో పాటు, విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలతో తేది. 18.09.2026 శుక్రవారం రోజున ఉ. 10:30 గం, లకు. నలంద డిగ్రీ కళాశాల, ౼జ బస్ స్టేషన్ ప్రక్కన, మహబూబాబాద్ నందు జరుగు ఉద్యోగ మేళా కు హాజరు కావలసిందిగా అధికారి ఈ సందర్బంగా కోరారు. ఇతర వివరాల కొరకు జి. గణేష్, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్. మొబైల్ నెం. 8522054266 సంప్రదించగలరని పేర్కొన్నారు.

# బీరంగూడలో వినాయక మండపాలనుసందర్శించిన విద్యుత్ అధికారులు

పటాన్ చేరు సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :

- వినాయక మండపాలపై 'పవర్' నిఘా!
- విద్యుత్ ప్రమాదాల నివారణకు కీలక సూచనలు..
-మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం..

వినాయక నవరాత్రి ఉత్సవాల వేళ విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మేడ్చల్ జోన్ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్, సంగారెడ్డి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సుధీర్, పటాన్‌చెరు డివిజనల్ ఇంజనీర్ భాస్కర్, ఏడీఈ సంజీవ్ తదితరులు పలు మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుని మండపాన్ని అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందారం నరసింహ గౌడ్ అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**విద్యుత్ విషయంలో అప్రమత్తత అవసరం..**

ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ రమేష్, ఎస్ఈ సుధీర్ మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా భారీ గణనాథుల మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, లైటింగ్ ఏర్పాట్లలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నాణ్యమైన వైరింగ్‌ను మాత్రమే వినియోగించాలని, విద్యుత్ వైర్లు బహిరంగంగా ఉండకుండా తగిన ఇన్సులేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షం, తేమ కారణంగా షార్ట్ సర్క్యూట్‌లు సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లూజ్ కనెక్షన్లు, వేలాడే వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలించి సరిచేయాలని తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడంతో పాటు విద్యుత్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.





**అధికారుల పర్యటన అభినందనీయం.. నందారం**

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మండపాలను స్వయంగా పరిశీలించడం అభినందనీయమని నందారం నరసింహ గౌడ్ అన్నారు. అధికారులు తమ మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్ని ఉత్సవ కమిటీలు విద్యుత్ భద్రతా నిబంధనలను పాటిస్తూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, పలువురు వార్డు ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పదవి లేకున్నా.. ప్రజా సేవలో నందారం మార్క్!

- సొంత ఖర్చుతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం!
- ఇక్రిశాట్ ఫేజ్-2 వాసుల కోరికకు తక్షణ స్పందన..
- నందారం సేవాభావాన్ని కొనియాడిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.

పటాన్ చేరు సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :

పదవి ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలను గుర్తించి సేవ చేయడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కాలనీల అభివృద్ధికి సొంత నిధులు వెచ్చిస్తూ ప్రజాసేవలో ముందుంటున్న అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ సేవలను ఎమ్మెల్యే అభినందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2లో నందారం నరసింహా గౌడ్ తన సొంత నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నందారం నరసింహా గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి భవనాన్ని ప్రారంభించారు.
అడిగిందే తడవుగా..కాలనీవాసులు తమకు కమ్యూనిటీ హాల్ అవసరమని నందారం నరసింహా గౌడ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించారు. ప్రజల అవసరాన్ని గుర్తించి ఎవరినీ ఆశ్రయించకుండా సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. శుభకార్యాలు, కాలనీ సమావేశాలు, పండుగలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాలనీవాసులు పేర్కొన్నారు.

**నిజమైన నాయకత్వానికి నిదర్శనం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పదవులు ఉన్నప్పుడే ప్రజాసేవ చేయాలనే భావన సరికాదన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలకు స్పందించే వారే నిజమైన నాయకులని అన్నారు. నందారం నరసింహా గౌడ్ స్థానిక ప్రజల అవసరాన్ని గుర్తించి తన సొంత నిధులతో సువిశాలమైన కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ భవనం కాలనీవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, శుభకార్యాలు, సమావేశాలు, పండుగలు వంటి కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.




**ప్రజల సంక్షేమమే లక్ష్యం**





నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే తనకు ప్రధాన లక్ష్యమని అన్నారు. కాలనీవాసులు కమ్యూనిటీ హాల్ అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వారి కోరిక మేరకు నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట తనవంతు సహకారం అందించడం కొనసాగిస్తానని, రాబోయే రోజుల్లోనూ బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని స్పష్టం చేశారు.

**కాలనీవాసుల హర్షం.. కృతజ్ఞతలు**

వినాయక చవితి పర్వదినం వేళ నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం కావడంపై ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2 వాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ అవసరాన్ని గుర్తించి అడిగిన వెంటనే సొంత ఖర్చుతో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇచ్చిన నందారం నరసింహా గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరుకార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు యూనిస్, తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్‌గౌడ్, జగదీష్, దాస్ యాదవ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-2కు చెందిన రాజ మల్లేష్, హర్షవర్ధన్‌రెడ్డి, కనకరాజు, ఆకుల కృష్ణ, సందీప్‌రెడ్డి, దీపక్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రమోద్, జోహార్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద పూజల విషయంలో గొడవ.. ఆ తర్వాత పూజారి మృతి



**నల్లగొండ జిల్లా** తిరుమలగిరి(సాగర్) మండలం చింతలపాలెంలో గణేష్ మండపాల వద్ద పూజల విషయంలో గొడవ జరిగింది. పూజారి ఉప్పల దత్తు ప్రసాద్ పూజలు చేస్తుండగా.. గుండాల రవి, పున్నయ్య ముందుగా తమ మండపాల్లో పూజలు చేయాలని గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు. గ్రామ పెద్దలు సర్దిచెప్పిన తర్వాత రవి మండపం వద్ద పూజలు చేశారు... అనంతరం దత్తు ప్రసాద్ స్పృహతప్పి పడిపోయారు. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది.

## బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన బీఆర్ఎస్ గిరిజన నాయకుల సమావేశం



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుల సమావేశం మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన మహబూబాబాద్ లో జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీమంత్రి సత్యవతిరాథోడ్ హాజరయ్యారు.. తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలను చేయడంతోపాటు, గిరిజనులకు రిజర్వేషన్ లు పెంచిన గిరిజనబందు కేసీఆర్ అని, ఈనెల 17న తండా తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేయాలని తీర్మానించారు..ఈ..సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గం లోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గిరిజన సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీకౌన్సిలర్లు, మాజీప్రజ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదుగాకుల్లో వినాయక పూజ.. పర్యావరణ పరిరక్షణపై అవగాహన

- ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ పిలుపు

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :** వినాయక చవితి సందర్భంగా సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. మోదుగాకులు కోస్తూ తన మనుమరాళ్లకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మోదుగాకులతో తయారు చేసిన ఇస్తరాకుల్లో వినాయక ప్రతిమను ఉంచి పూజ చేయాలని సూచించారు.

ప్లాస్టిక్ ఇస్తరాకులు, కవర్ల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మనుషులు, పశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్‌కు బదులుగా మోదుగాకు, అరటాకు లేదా స్టీల్ ప్లేట్లను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలతో పాటు మోదుగాకులతో తయారు చేసిన ఇస్తరాకులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో ప్లాస్టిక్ కవర్లు వినియోగించబోమని, మట్టి వినాయకులను మాత్రమే పూజించి నిమజ్జనం అనంతరం మొక్కలకు ఉపయోగిస్తామని, నీటిని పొదుపుగా వినియోగిస్తామని ప్రమాణం చేయించారు.





మార్కెట్‌కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చేతి సంచులు తీసుకెళ్లేలా తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని విద్యార్థులు రవీందర్‌కు మాటిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని చూసిన కాలనీ ప్రజలు రవీందర్ చేస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడితే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని అన్నారు. నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు, ఇస్తరాకుల తయారీ కేంద్రాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుని వాటిని నియంత్రించాలని స్థానికులు కోరారు.

# ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







- మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయం తో దిశ నిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత ,వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి, మరియు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్‌లో విజిలెన్స్ తనిఖీలు

- 53 లక్షల టెండర్ ప్యాడి డబ్బులు రికవరీ



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (15):

మండల పరిధిలోని గూడూరు శివారులో ఉన్న ఓం సాయి వెంకటరమణ బాయిల్డ్ రైస్‌మిల్‌లో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.సుమారు నాలుగు గంటల పాటు రైస్‌మిల్‌లోని రికార్డులు, ధాన్యం నిల్వలు,ఇతర వివరాలను అధికారులు పరిశీలించారు.

2022--23 రబీ సీజన్‌లో ప్రభుత్వం సదరు రైస్‌మిల్‌కు కేటాయించిన ధాన్యం నిల్వలకు సంబంధించి అధికారులు రికార్డులను పరిశీలించినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ నర్సింలు తెలిపారు.తనిఖీల్లో లెక్కల ప్రకారం ఉండాల్సిన ధాన్యం నిల్వలకు,వాస్తవంగా ఉన్న నిల్వలకు మధ్య సుమారు 6,026 బస్తాల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.ధాన్యం నిల్వల్లో వ్యత్యాసం గుర్తించడంతో రైస్‌మిల్ యాజమాన్యంపై నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన టెండర్ ప్యాడ్ మొత్తానికి సంబంధించి రూ.53,91,606 జరిమానా విధించినట్లు డిప్యూటీ తహసీల్దార్ నర్సింలు వెల్లడించారు.ఈ మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సిందిగా రైస్‌మిల్ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు తెలిపారు. గడువులోపు డబ్బులు చెల్లించేందుకు రైస్ మిల్ యాజమాన్యం రాతపూర్వకంగా రాసి ఇచ్చారని తెలిపారు.

## ప్రజాసేవకు గౌరవ డాక్టరేట్

- 500 మందికి కోవిడ్ టైంలో అండగా.. సేవకు సలాం!"డాక్టర్ నరేందర్ గౌడ్‌కు హానరరీ డాక్టరేట్

మీ వార్త / కుత్బుల్లాపూర్ :







ప్రజాసేవను జీవిత ధ్యేయంగా ఎంచుకుని ప్రజారోగ్య రంగంలో సేవలందిస్తున్న డాక్టర్ మండాది నరేందర్ గౌడ్‌కు ప్రతిష్ఠాత్మక గౌరవం లభించింది. సామాజిక సేవ, ఆరోగ్య సేవలు, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలను గుర్తించిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆయనను హానరరీ డాక్టరేట్ అవార్డు--2026తో సత్కరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన మండాది మల్లయ్య, పద్మ దంపతుల చిన్న కుమారుడైన నరేందర్ గౌడ్ చిన్ననాటి నుంచే ప్రజాసేవపై ఆసక్తి పెంచుకున్నారు.

మేనమామ బొల్లికొండ వెంకటనారాయణ ప్రోత్సాహంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించిన ఆయన, అనంతరం వివిధ ఆరోగ్య శిబిరాల్లో పాల్గొంటూ ప్రజారోగ్యంపై అవగాహన పెంచుకున్నారు. హెల్త్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కొంతకాలం ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేశారు.

**ఉచిత వైద్య సేవలకు శ్రీకారం:**

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో 2016లో మెడికల్ షాప్‌తో పాటు ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందిస్తున్నారు.

**కోవిడ్ సమయంలో విశేష సేవలు:**

కోవిడ్ మహమ్మారి సమయంలో నరేందర్ గౌడ్ సేవలను మరింత విస్తరించారు. బాధితులకు ఉచిత మందులు, ఆక్సిజన్, నిత్యావసర సరుకులు అందించారు. సుమారు 500 మంది కోవిడ్ బాధితులకు అవసరమైన సహాయం చేసినట్లు తెలిపారు.

**గతంలోనూ పలు పురస్కారాలు:**

ఆయన సేవలను గుర్తించిన పలు సంస్థలు గతంలోనూ సత్కరించాయి. 2020లో 'సేవారత్న', 2021లో 'వైద్యరత్న' అవార్డులను రవీంద్రభారతిలో అందుకున్నారు. తాజాగా ఢిల్లీ సెక్టార్--20లోని ది కస్టల్ ఆర్ట్ థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హానరరీ డాక్టరేట్ అవార్డు--2026ను అందుకున్నారు. పీహెచ్‌హెచ్‌డీఎంబీఆర్ చైర్మన్ డాక్టర్ సీపీ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ గీతాంజలి శర్మ తదితరుల చేతుల మీదుగా ఈ గౌరవాన్ని స్వీకరించారు.

ప్రజారోగ్యం, సామాజిక సేవ, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలకు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు తనకు ప్రేరణగా నిలుస్తుందని డాక్టర్ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.

## భారతీయ రిజర్వ్ బ్యాంకు

## రూ.3.93 లక్షల కోట్లను వెనక్కి తీసుకుంది.. ఎందుకో తెలుసా..?




బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అదనపు ద్రవ్య లభ్యతను నియంత్రించేందుకు ఆర్‌బీఐ మరోసారి రంగంలోకి దిగింది. తాజాగా నిర్వహించిన 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో వేలం ద్వారా రూ.3,93,352 కోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నిధులను తగ్గించి, మనీ మార్కెట్ రేట్లను రెపో రేటుకు అనుగుణంగా ఉంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టింది. ఈ వేలం కోసం ఆర్‌బీఐ రూ.5 లక్షల కోట్ల నోటిఫైడ్ మొత్తాన్ని ప్రకటించగా.. బ్యాంకుల నుంచి రూ.3,93,352 కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. వచ్చిన బిడ్లన్నింటినీ ఆర్‌బీఐ ఆమోదించింది. ఈ నిధులను 5.24 శాతం కటాఫ్, వెయిటెడ్ యావరేజ్ రేటుతో స్వీకరించినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా సెప్టెంబర్ 11 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత సుమారు రూ.10.73 లక్షల కోట్లుగా ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. బ్యాంకులు ఇటీవల భారీగా ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్-బీ) డిపాజిట్లను సమీకరించడమే ఈ అదనపు నగదుకు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ డిపాజిట్ల ద్వారా వచ్చిన విదేశీ కరెన్సీని బ్యాంకులు ఆర్‌బీఐతో స్వాప్ చేసుకోవడంతో వాటికి పెద్ద మొత్తంలో రూపాయి ద్రవ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ అదనపు నిధులను నియంత్రించేందుకు గత నెల నుంచి ఆర్‌బీఐ వరుసగా వీఆర్‌ఆర్‌ఆర్ వేలాలను నిర్వహిస్తున్నది. వీఆర్‌ఆర్‌ఆర్ వేలంతోపాటు మరో కీలకమైన చర్యను కూడా ఆర్‌బీఐ ప్రకటించింది. అదనపు ద్రవ్యాన్ని మరింత సమర్థంగా నియంత్రిం చేందుకు ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ కింద రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీ లను విక్రయించనుంది. మూడు విడతల్లో ఈ అమ్మకాలు జరగనున్నాయి.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మీ వార్త సెప్టెంబర్ 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల 21మంది లబ్దిదారులకు మొత్తం రూ. 7,93,000/- విలువైన చెక్కులను అందజేశారు.

ప్రతి ఒక్కరికి అవసరమైన వైద్య చికిత్స కోసం ఈ సాయాన్ని మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యత. ప్రతి అవసరమైన కుటుంబానికి సకాలంలో సాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.అలాగే, ఈ 1000ఌ రోజుల కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఌ229 మంది లబ్దిదారులకు రూ. 1,06,64,750/ విలువైన ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైందని పేర్కొన్నారు. ఇది ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కలిగిన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు... ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు..

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఒక్కరికి (02) రోజులు జైలు శిక్ష మరియు జరిమానా, ఒక్కరికి జరిమానా పనిష్మెంట్.




**మీ వార్త సెప్టెంబర్ 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి** :సూర్యాపేట జిల్లా కేంద్రం..

ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరిలో ఒకరికి (2 )రోజులు జైలు శిక్ష, జరిమానా, ఒకరికి జరిమానా పనిష్మెంట్, సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై రాఘవేందర్ రెడ్డి, తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరిని ఈరోజు 15-09-2026 కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి 2 రోజుల జైలు శిక్ష మరియు =o.500/- జరిమానా, ఒకరికి 2,000 జరిమానా గా పనిస్మెంట్ విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి గోపు రజిత తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా ఎస్పీ నరసింహ, ఖూూ ఆదేశాల మేరకులి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు... పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## వరంగల్,గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లోని ఖైటెక్స్ కంపెనీ కార్మికుల కు, నర్సంపేట మెడికల్ కాలేజీకి నర్సింగ్ సడెంట్స్ కి రవాణా సౌకర్యార్థం , ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలీ

మన మీ వార్త సెప్టెంబర్ 15 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి

: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట లోని మెడికల్ కాలేజీ నర్సింగ్ స్టూడెన్స్ కి మరియు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం రవాణా సదుపాయం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కార్మికుల రాకపోకలకు అనుకూలంగా బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

కార్మికుల అవసరాలు, కంపెనీ పని వేళలను, మరియు కాలేజీ సమయ పాలనలో ను దృష్టిలో ఉంచుకుని బస్సు రూట్లు, సమయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కంపెనీ యాజమాన్యం, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్మికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,ఆర్టీసీ ఆర్ ఎం హన్మకొండ ధరమ్ సింగ్,వరంగల్ ఆర్ ఎం..,అర్పిత, ఏ జి యం రమేష్ జోనల్ మేనేజర్ స్వామి , నర్సంపేట మెడికల్ కాలేజీ సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితం.. పిండితో గణపతి విగ్రహం..

- శివ్వంపేటలో చిన్నారి ఆరాధ్య ఆలోచన

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (15):**



రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయని ఓ చిన్నారి వినాయక చవితి సందర్భంగా సోమవారం గోధుమ పిండితో వినాయకుడి ప్రతిమ తయారు చేసింది. మెదక్ జిల్లా నర్సాపూర్ (రావెల్లి) ఎంజేపీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన రాజిపేట ఆరాధ్య వినూత్న ఆలోచనతో గోధుమ పిండితో వినాయకుడి ప్రతిమ, ఎలుక తయారు చేసి పూజించారు.. గతంలో ఆరాధ్య రాఖీ పౌర్ణమి సందర్భంగా పర్యావరణ హితం కోసం వినూత్న ఆలోచనతో అన్నయ్య ఆదిత్యకు కట్టడానికి డ్రైఫ్రూట్స్ తో రాఖీ తయారు చేశారు.



## నివాళులు అర్పించిన చల్లా..





పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా ఆత్మకూరు: మండలంలోని తిరుమలగిరి గ్రామ బీఆర్ఎస్ నాయకులు బూర రమేష్, సాంబయ్యల తండ్రి నారాయణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నాం

- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- 272 మంది లబ్ధిదారులకు 1కోటి 5లక్షల 8250 రూ విలువ గల సిఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్,పరకాల, నడి కూడా, ఆత్మకూరు మరియు దామెర మండలాల పరిధిలోని 272 మంది లబ్ధిదారులకు 1కోటి 5లక్షల 8250 రూ విలువ గల సిఎంఆర్ఆఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలకుల వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. గత బి ఆర్ ఎస్ నాయకులు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో అక్రమాలు చేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## తీవ్రరూపం అవుతున్న 22ఏ

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య

**హైదరాబాద్ :** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

## మరో 18 నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను ప్రకటించిన కవిత

**హైదరాబాద్ :** రాష్ట్ర రాజకీయాల్లో సొంత పార్టీ తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేసుకునే దిశగా ఆ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత శరవేగంగా అడుగులు వేస్తున్నారు. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన ఆమె, తాజాగా వినాయక చతుర్థి శుభసందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ పరంగా పలు కీలక నియామకాలను చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 18 కీలక అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను ఖరారు చేయడంతో పాటు, పలు జిల్లాలకు నూతన అధ్యక్షులను, అనుబంధ విభాగాల వారీగా బాధ్యులను నియమిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఈ తాజా జాబితాతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలోని మొత్తం 60 అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జుల నియామకం పూర్తయినట్లయింది.

# జగిత్యాల జిల్లాలో రోగి ఫీజులో తలా ఇంత పంచుకుంటున్న కమీషన్లు

- వైద్య సేవల ముసుగులో కమిషన్ల దందా పై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- 30 నుంచి 50 శాతం వరకు కమిషన్ అని వినికిడి

మన మీ వార్త సెప్టెంబర్ 15 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు :

జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, వైద్య సేవలకు సంబంధించిన వ్యవస్థలో రోగులను ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి పంపించే క్రమంలో భారీగా కమిషన్లు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి

రోగి పరిస్థితి, అవసరమైన వైద్యం కంటే కమిషన్ ఎంత వస్తుంది? అనే అంశానికి ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు ఉన్నట్లు సమాచారం

**వైద్యుల పేరుతో మంతనాలు**

రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపించేందుకు కొందరు మధ్యవర్తులు, ఆసుపత్రుల ప్రతినిధులు, సంబంధిత వ్యక్తులు సంప్రదింపులు జరుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రోగికి అవసరమైన వైద్యం ఎక్కడ అందుబాటులో ఉంది అనే దానికంటే, ఏ ఆసుపత్రికి పంపితే ఎంత వరకు కమీషన్ ప్రయోజనం వస్తుంది? అనే విధానం నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

వైద్య వృత్తిలో నైతికత పై వైద్య రంగంలో రోగి ఆరోగ్యం, ప్రాణ రక్షణ అత్యంత ముఖ్యమైన అంశాలు. అయితే కమిషన్ల కోసం రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, అది వైద్య నైతికత పై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తారు తున్నాయి




క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010ను లో ఆసుపత్రులు, క్లినికల్ సంస్థల్లో నిబంధనలు పాటించడం, రోగులకు తగిన వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై చట్టపరమైన నియంత్రణ వ్యవస్థ ఉంది క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రధాన లక్ష్యం వైద్య సంస్థల్లో కనీస ప్రమాణాలు ఉండేలా చూడటం, రోగులకు సరైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షించడం, ఆసుపత్రుల సేవల్లో పారదర్శకత తీసుకురావడం వంటి అంశాలు ఈ చట్టానికి సంబంధించిన ప్రధాన ఉద్దేశాల్లో ఉన్నాయి.

ఇటువంటి ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిజంగా కమిషన్ల వ్యవహారం జరుగుతోందా? జరిగితే ఎవరు బాధ్యులు? అనే అంశాలపై పరిశీలన అవసరమని సూచిస్తోంది.

రోగి ప్రయోజనమే ప్రధానంగా ఉండాలని రోగి ఆసుపత్రికి వెళ్లినప్పుడు రోగికి అవసరమైన పరీక్షలు, చికిత్స, ఖర్చుల వివరాలు పారదర్శకంగా తెలియాలని కమిషన్ల కోసం చికిత్సను ప్రభావితం చేయడం జరుగుతుందా లేదా అన్నది అధికారుల విచారణలో తేలాల్సిన అంశం.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే.

కామ్రేడ్ జోగినిపల్లి ఆనందరావు స్మారక స్తూపానికి మను వాడ గ్రామంలో,నివాళులర్పించడం జరిగింది. పోరాటంలో పాల్గొనని మతోన్మాదులకు మాట్లాడే అర్హత లేదు.విలీనం దినోత్సవంగా జరుపుకోవాలి.సెప్టెంబర్ 17 చరిత్ర, దాని ప్రాధాన్యత. తెలంగాణలో 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు ఐదేళ్లపాటు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగింది. ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పోరాటం అది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం ప్రజల మధ్య మత ఘర్షణగా చిత్రీకరించింది. బిజెపి, ఆర్ఎస్ఎస్,సెప్టెంబర్ 17న ప్రాధాన్యతను వక్రీకరించి ముస్లింల నుంచి హిందువుల విమోచనం దినంగా దృష్ప చారం చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ప్రాధాన్యతను యువత ముందు ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి బ్రిటిష్ ఇండియాకు వెలుపల 565 సంస్థలు ఉన్నాయి. వీటిలో అతిపెద్ద రాజ్యం హైదరాబాద్ సంస్థానం. నిజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలిస్తున్నాడు. తెలంగాణతో పాటు, ప్రస్తుత కర్ణాటక, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలు ఆనాడు హైదరాబాద్ రాజ్యంలో భాగంగా ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగింది సాయుధ రైతాంగ పోరాటం. గ్రామాల్లో భూస్వాములు, జమిందార్లు, దేశముఖ్, జాగిర్ దారులు,దోపిడీఅణిచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటమిది.ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ ప్రజలంతా భూస్వాములకు వెట్టి చాకిరి చేసే పరిస్థితి, భూస్వాముల భూమి దున్నిన తర్వాతనే సొంత భూమి సాగు చేసుకునే పరిస్థితి, అనుకూల సమయంలో భూస్వాముల భూమి దున్ని, విత్తనాలు వేసి ,నాట్లు నాటి ,ఆ తర్వాత తమ భూమిలో అడుగు పెట్టాలి అప్పటికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండేవి కావు ఫలితంగా తమ భూమిలో తగినంత పంట ఉండేది కాదు. తము కట్టవలసిన పన్నులు పోగా తినడానికి మిగిలేది కాదు. భూస్వామికి అప్పుల



పాలయ్యేవారు. దీనితో వెట్టి చాకిరి చేయవలసింది వచ్చేది. కమ్మరి, కుమ్మరి, మేదరి వంటి వృత్తిదారులు తమ ఉత్పత్తులు ఉచితంగా ఇవ్వాలి. గొర్రెలు, మేకలు వంటివి కూడా ఉచితంగా ఇవ్వవలసిందే. మరోవైపు ప్రభుత్వానికి గొర్రెలు, మేకలు, బర్రెలు, ఎడ్లు అన్న తేడా లేకుండా అన్నింటికీ పన్నులు చెల్లించే పరిస్థితి దాపురించింది ఆ రోజుల్లో. ఇలా ఎట్టి చాకిరికి జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగపోరాటాన్ని ఈరోజు అధికారంలో ఉన్న కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం హిందువుల ముస్లింల పంచాయతీగా చిత్రీకరించి అధికార రాజకీయ లబ్ధి కోసం ప్రజలను, యువతను పక్కదారి పట్టిస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటుంది.ఈ కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం మానువాడ గ్రామంలో కామ్రేడ్ జోగినిపల్లి ఆనందరావు స్మారక స్తూపాన్ని స్మరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యురాలు జవాజీ విమల, ఏ గ మాటి ఎల్లారెడ్డి, సిపిఎం పార్టీ,జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, పార్టీ నాయకులు మామిండ్ల పరశురాములు, మాన్వాడ గ్రామ కార్మికులు, తిరుపతి, కనకయ్య, రెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మెరుపుల సరస్వతి తృతీయ వర్ధంతి కార్యక్రమంలో

# పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట** చేతినిండా పని, వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బు ఉన్నప్పటికీ కేవలం ప్రజాసేవ చేయాలనే గొప్ప స్ఫూర్తితోనే సరస్వతమ్మ గారు రాజకీయాల్లోకి వచ్చారు.తమ సొంత కష్టార్జితాన్ని సైతం గ్రామం కోసం, ప్రజల కోసం వెచ్చించిన ఆదర్శవంతమైన కుటుంబం వారిది.ఆమె ఎంతో ప్రేమగల మనిషి. చాలా ఓపిక, సున్నితమైన మనస్తత్వం కలిగిన వ్యక్తి, ఎవరినీ పల్లెత్తు మాట అనేవారు కాదు.ఎంతటి హోదాలో ఉన్నా మనసులో ఉన్నది ఉన్నట్టుగా, గ్రామ సమస్యల మీద అధికారులను, నాయకులను నిక్కచ్చిగా అడిగే స్వభావం ఆమెది.మన నియోజకవర్గంలోనే ప్రభుత్వ నిధులతో నిర్మించిన మొట్టమొదటి ఫంక్షన్ హాల్ సరస్వతమ్మ గారి పట్టుదల, కృషితోనే మంజూరైంది.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు, బూరుపల్లి డబుల్ రోడ్డు, బండ చిలపల్లి రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణం కోసం నిరంతరం శ్రమించారు.పెద్దగా చదువుకోకపోయినా, 22-24 మంది ఎంపీటీసీలు ఉన్న పెద్ద మండలాన్ని రెండు పర్యాయాలు ఎంపీపీగా అత్యంత సమయస్ఫూర్తితో నడిపించారు.కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టాక, సిద్దిపేటలో గెలిచిన మొట్టమొదటి టీఆర్ఎస్ ఎంపీపీ సరస్వతమ్మ.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, పోరాటాల్లో కేసీఆర్ గారి వెన్నంటి నడిచారు. అందుకే కేసీఆర్ కూడా ఆమె అంటే ఎంతో ప్రేమ, గౌరవం ఉండేవి.మహారాష్ట్రలో వ్యాపారపరంగా అత్యంత ముఖ్యమైన పనులున్నా వదులుకుని, భార్యపై మరియు ఊరిపై ఉన్న ప్రేమతో నారాయణ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మూడవ వర్ధంతి సందర్భంగా ఊర్లోని అన్ని కులాల వారి సౌకర్యార్థం సొంత ఖర్చులతో వైకుంత రథాన్ని విరాళంగా ఇవ్వడం, పేదలకు చీరలు పంచడం గొప్ప విషయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.



# యూపీఐపై వడ్డన!




హైదరాబాద్: దేశంలో దాదాపు ఆరేళ్లుగా కొనసాగుతున్న పూర్తి ఉచిత యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపుల సేవలకు కేంద్ర ప్రభుత్వం తెరదించింది. యూపీఐ చెల్లింపులపై చార్జీల విధానాన్ని పునఃప్రవేశపెట్టాలంటూ గూగుల్ పే, అమెజాన్ పే, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, జియో పేమెంట్స్ బ్యాంక్ సహా మరికొన్ని సంస్థలు సభ్యులుగా ఉన్న పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెచ్చిన ఒత్తిడితోపాటు ఏటా రూ. 40 లక్షలకుపైగా టర్నోవర్ ఉండే వ్యాపారులపై చార్జీలు విధించాలన్న ఆర్‌బీఐ, బ్యాంకుల సూచనను పరిగణనలోకి తీసుకుంది. వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా జరిగే యూపీఐ చెల్లింపుల లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించనున్నట్లు మంగళవారం ప్రకటించింది. అలాగే రూ. 75 వేలకన్నా ఎక్కువ విలువైన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్‌ను గరిష్టంగా రూ. 300గా ఖరారు చేసినట్లు తెలిపింది. అయితే రూ. 2 వేలలోపు వ్యక్తుల నుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులతోపాటు వ్యక్తుల నుంచి వ్యక్తుల మధ్య జరిగే యూపీఏ లావాదేవీలు, చిరు వ్యాపారులకు ఎలాంటి ఎండీఆర్ చార్జీ వర్తించదని స్పష్టం చేసింది. అక్టోబర్ 15 నుంచి నూతన విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ, భారత జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పీసీఐ) సంయుక్తంగా నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఎండీఆర్ రుసుము రూపంలో ఏటా పేమెంట్స్ పరిశ్రమకు రూ. 16,000 కోట్లు వస్తాయని అంచనా.

**వినియోగదారులు చార్జీ చెల్లించక్కర్లేదు..**

‘యూపీఏ ద్వారా చేసే చెల్లింపులపై వినియోగదారులు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. వ్యాపారుల చెల్లింపుల వ్యవస్థలో ఎండీఆర్ ఒక రకమైన చార్జీ. ఇది యూపీఐ చెల్లింపులు జరిపే వినియోగదారులపై విధించే చార్జీ కాదు. వ్యక్తులు ఎప్పటిలాగే ఎలాంటి పరిమితులు, కోటాలు లేకుండా పూర్తి ఉచితంగా యూపీఐ లావాదేవీలు కొనసాగించవచ్చు’ అని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టం చేసింది. అలాగే ఎండీఆర్ చార్జీల భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపకుండా చూడాలని బ్యాంకులను ఆదేశించింది. అదే సమయంలో యూపీఐ యాప్‌ల ప్రొవైడర్లు ప్లాట్‌ఫాం ఫీజులు లేదా హిడెన్ చార్జీలు వసూలు చేయడాన్ని నిషేధించింది.

**కీలక రంగాలకు యూపీఐ చెల్లింపులపై..**

అయితే రైల్వే టికెట్ల బుకింగ్, టెలికం రీచార్జీలు, బీమా ప్రీమియం చెల్లింపులు, పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపుకోవడం వంటి వాటికి వ్యక్తులు రూ. 2 వేలకుపైగా జరిపే యూపీఐ చెల్లింపులపై ఒక్కో లావాదేవీకి రూ. 5 చొప్పున ఎండీఆర్ వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అలాగే రూ. 2 వేలకు మించిన విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, పైప్డ్ గ్యాస్ బిల్లులపై జరిపే యూపీఏ చెల్లింపులతోపాటు రూ. 2 వేలకు మించిన స్కూలు ట్యూషన్ ఫీజు, యూనివర్సిటీ ఫీజు చెల్లింపులపైనా ఒక్కో లావాదేవీపై రూ. 5 చొప్పున ఎండీఆర్ ఉంటుందని పేర్కొంది. అయితే రూ. 2 వేలకన్నా తక్కువగా ఉండే బిల్లులు, ఫీజులపై మాత్రం ఎలాంటి టీడీఆర్ ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. మరోవైపు మ్యూచువల్ ఫండ్లు, సెక్యూరిటీల చెల్లింపులు, స్టాక్‌బ్రోకర్లు, డీలర్ల ద్వారా జరిపే చెల్లింపులపై 0.02 శాతం టీడీఆర్ వర్తిస్తుందని తెలిపింది. అయితే వ్యక్తుల ఖాతా నుంచి వ్యాపారుల ఖాతాకు నేరుగా జరిగే యూపీఐ చెల్లింపులకు మాత్రమే ఎండీఆర్ వర్తిస్తుందని.. యుటిలిటీ బిల్లులు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, పునరావృత పెట్టుబడులకు సంబంధించి అమలయ్యే యూపీఐ మ్యాండేట్‌లు లేదా ఆటోపే విధానాలకు ఎండీఆర్ ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.

**ఎందుకీ చార్జీ?**

మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ద్వారా వసూలయ్యే మొత్తంలో కొంత యూపీఐ లావాదేవీల సేవలు అందిస్తున్న బ్యాంకులు, యాప్‌లకు పంచుతామని ఎన్‌పీసీఐ తెలిపింది. అలాగే మిగిలిన మొత్తాన్ని దేశంలో మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల ఊతానికి, నూతన ఆవిష్కరణాలు, సైబర్ సెక్యూరిటీ, కస్టమర్ సర్వీస్ రంగాలకు ఉపయోగిస్తామని వివరించింది. అలాగే టైర్--3 పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ--కాశ్మీర్, లద్దాఖ్‌లలో డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, ఆర్థిక రాయితీలు ఇవ్వడానికి ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కొత్త వ్యాపారులను డిజిటల్ పరిధిలోకి తీసుకురావడానికి ఈ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించనుంది. దేశంలో 2021లో కోవిడ్ వ్యాప్తి వేళ యూపీఐ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఎండీఆర్ చార్జీని తొలగించిన కేంద్ర ప్రభుత్వం.. దీనివల్ల బ్యాంకులు, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లకు అయ్యే వ్యయాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా భరిస్తూ వచ్చింది. అయితే యూపీఏ సేవల నిర్వహణ, సర్వర్ల బ్యాండ్‌విడ్త్ వ్యయం, బ్యాంకుల సాంకేతిక సహాయ ఖర్చులు ఏటా సుమారు రూ. 20 వేల కోట్లను చేరడంతో తమ బడ్జెట్ కేటాయింపుల ద్వారానే ఆ మొత్తాన్ని భర్తీ చేయలేమని కేంద్రం చెబుతోంది. యూపీఐని నిర్వహిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకారం ఆగస్టులో దేశవ్యాప్తంగా రూ. 29,82,356 కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగాయి. అలాగే లావాదేవీల సంఖ్య 2,451 కోట్లు దాటింది.

**లావాదేవీల వాటా ఇలా..**

-- ఆగస్టులో నమోదైన యూపీఐ లావాదేవీల సంఖ్యలో 63 శాతం వాటా వ్యాపారులకు చేసిన చెల్లింపులదే.

-- వ్యాపారులకు చేసిన మొత్తం చెల్లింపుల్లో రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీల వాటా 67 శాతం. అంటే వ్యాపార రంగంలో జరిగే మెజారిటీ నగదు చలామణి పెద్ద మొత్తాల్లోనే సాగుతోంది.

-- సంఖ్య పరంగా చూస్తే రూ. 2,000 పైబడిన లావాదేవీలు కేవలం 4 శాతం మాత్రమే. కానీ విలువ పరంగా అవి 67 శాతం ఉండటం వల్ల ఎలక్ట్రానిక్స్ కొనుగోళ్లు, బట్టలు, బంగారు ఆభరణాలు, విమాన/రైలు టికెట్లు, హోటల్ బిల్లుల వంటి పెద్ద చెల్లింపులపై ఈ అదనపు భారం పడనుంది.

-- వ్యాపారులు ఈ ఎండీఆర్ భారాన్ని తాము భరించలేక వినియోగదారులపైకి నెట్టేసే ప్రమాదం ఉంది. దీనివల్ల పెద్ద కొనుగోళ్లు చేసేటప్పుడు ప్రజలు యూపీఐని పక్కనపెట్టి మళ్లీ నగదు వైపు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.

-- నెలవారీ వ్యాపార టర్నోవర్ రూ. 1 లక్ష లోపు ఉన్న చిన్న చిన్న దుకాణదారులకు ఈ రుసుము నుండి పూర్తి మినహాయింపు ఇచ్చారు.

-- ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు పంపే వ్యక్తిగత నగదు బదిలీల విషయానికి వస్తే మొత్తం యూపీఐ లావాదేవీల విలువలో దీని వాటా అత్యధికంగా 70 శాతం.

-- పర్సన్--టు--పర్సన్ విభాగంలో జరిగిన మొత్తం లావాదేవీల విలువలో రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన బదిలీల వాటా ఏకంగా 85 శాతం నమోదైంది.

-- సంఖ్య పరంగా ఇవి 18 శాతం మాత్రమే అయినప్పటికీ, విలువలో 85 శాతం కలిగి ఉండటం గమనార్హం.

మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్): మనం ఏదైనా దుకాణానికి వెళ్లి డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డిజిటల్ పద్ధతిలో డబ్బులు చెల్లించినప్పుడు.. ఆ సేవను అందించినందుకు బ్యాంకులు, చెల్లింపు కంపెనీలు వ్యాపారి నుండి వసూలు చేసే రుసుము.

-- డిజిటల్ చెల్లింపు చేసినప్పుడు ఆ డబ్బు వినియోగదారుడి ఖాతా నుండి వ్యాపారి ఖాతాకు సురక్షితంగా చేరాలి. దీనికోసం పని చేసే బ్యాంకులు, కార్డు కంపెనీలు, యాప్‌లు తమ సాఫ్ట్‌వేర్, భద్రతను నిర్వహించడానికి ఈ ఛార్జీని తీసుకుంటాయి.

-- నిబంధనల ప్రకారం ఈ భారాన్ని వ్యాపారస్తులే భరించాలి. వినియోగదారులు కాదు. ఉదాహరణకు ఈ రుసుము 1 శాతం ఉందనుకుందాం. దుకాణంలో మీరు రూ. 3,000 చెల్లిస్తే వ్యాపారికి రూ. 2,700 మాత్రమే అందుతాయి. ఛార్జీల కింద రూ. 30 కట్ అవుతుంది.

-- వ్యాపారస్తులు తమ లాభాలు తగ్గిపోకుండా ఉండటానికి ఈ భారాన్ని వస్తువుల ధరలు పెంచి చివరికి వినియోగదారుల పైకే నెట్టేసే ప్రమాదం ఉంది.

# ‘పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు’

జైషే మహ్మద్ చీఫ్, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజర్‌పై పాకిస్థాన్ మరోసారి రివార్డ్ ప్రకటించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆ ప్రకటనను జిమ్మిక్కులుగా కొట్టిపారేసింది. కేవలం ప్రకటనలతో అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించలేరని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పాకిస్థాన్ నిజంగా చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

మసూద్ అజర్‌పై బహుమతి కొనసాగిస్తున్నట్లు ప్రకటన పాక్? చేసే ఇటువంటి జిమ్మిక్కులు, ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కొత్తేమీ కాదని జైస్వాల్ ఎద్దేవా చేశారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశం ఇలాంటి బూటకపు ప్రకటనలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పాక్ నిజంగా ఉగ్రవాదంపై పోరాడాలనుకుంటే కఠినమైన, స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకటనలు చేయడం కాకుండా ఉగ్రవాద సంస్థలు, వాటి నాయకత్వంపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పై ఉందని స్పష్టం చేసింది.

**భారత్‌కు మోస్ట్ వాంటెడ్**

మసూద్ అజర్ పేరు పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎఫ్?ఐఏ) రెడ్ బుక్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఉంది. భారత్‌లో జరిగిన పలు కీలక ఉగ్రదాడులతో అతడికి సంబంధాలున్నాయని భారత దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. 2001 పార్లమెంట్‌పై దాడి, 2008 ముంబయి ఉగ్రదాడులు, 2016 పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడి, 2019 పుల్వామా ఉగ్రదాడి వంటి ఘటనల



నేపథ్యంలో మసూద్ అజర్ భారత్‌కు అత్యంత కీలకమైన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్నాడు. అతడిని 2019 మేలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇదిలా ఉండగా, మసూద్ అజర్ తమ దేశంలో లేదని, అతడు అఫ్గానిస్థాన్?కు పారిపోయాడని పాకిస్థాన్ కొంతకాలంగా చెబుతోంది. జైషే మహ్మద్ అధినేత అఫ్గాన్? నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాడని ఇస్లామాబాద్ వాదిస్తోంది. అయితే పాక్ వాదనను అఫ్గాన్? తాలిబన్ ప్రభుత్వం ఇటీవల ఖండించింది. అజర్ తమ దేశంలో లేదని అక్కడి విదేశాంగ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

**మూడు పరస్పర అంశాలపై భారత్-చైనా సంబంధాలు**

మరోవైపు భారత్-చైనా సంబంధాలపైనా జైస్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన సమావేశం సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలకు గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అనే మూడు పరస్పర అంశాలపై ఆధారపడి ఉండాలని పునరుద్ఘాటించారు. 18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా జిన్?పింగ్? భేటీలో భారత ప్రధాన ఆందోళనలను మోదీ ప్రస్తావించినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

‘భారత్-చైనా సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత తప్పనిసరి అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలు, అవగాహనలను ఇరుదేశాలు గౌరవించాలని పేర్కొన్నారు. అదే సమయంలో సరిహద్దు వివాదానికి దీర్ఘకాలిక, రాజకీయ పరిష్కారం కోసం చర్చలు కొనసాగించేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన, న్యాయమైన పరిష్కారం దిశగా ముందుకు సాగాలని నిర్ణయించాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల్లో ఉమ్మడి ప్రయోజనాలను మరింత విస్తరించుకోవాలని కూడా ఇరుదేశాలు అభిప్రాయపడ్డాయి’ అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**బీజింగ్ వ్యాఖ్యలకు భిన్నంగా దిల్లీ వైఖరి**

ఇదిలా ఉండగా, చైనా తన ప్రకటనలో భారత్, చైనాలను ‘ప్రత్యర్థుల కంటే భాగస్వాములు’గా పేర్కొన్నప్పటికీ, దిల్లీ మాత్రం అదే పదజాలాన్ని ఉపయోగించలేదు. ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడం, పరస్పర గౌరవం, ఇరుదేశాల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంపైనే భారత్ దృష్టి పెట్టింది. తైవాన్, టిబెట్ అంశాల్లో భారత్ తన వైఖరిని పునరుద్ఘాటించిందంటూ చైనా ప్రకటనలో పేర్కొన్న అంశాలపై, భారత అధికారిక ప్రకటనలో మాత్రం ప్రధానంగా సరిహద్దు శాంతి, ఒప్పందాల అమలు వంటి మూడు అంశాలకే ప్రాధాన్యత లభించింది.

## మనం ఇంకా సిద్ధం కాలేదు..
## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి



టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘ఏఐ’ పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు. “ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు” అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన ‘హగ్గింగ్ ఫేస్ ఘటన’ను ఆయన ప్రస్తావించారు. ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ ‘గోల్‌కీపర్స్ రిపోర్ట్’లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

## అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు..
## తీవ్రంగా స్పందించిన చైనా

అంతరిక్షంలో అమెరికా ఆయుధాలను మోహరించడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలను, ఆయుధ సమీకరణను తక్షణమే నిలిపివేయాలని వాషింగ్టన్‌ను డిమాండ్ చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అంతరిక్షంలో తమ వద్ద “కక్ష్య నియంత్రణ ఆయుధాలు” ఉన్నాయని యూఎస్ ఎయిర్ ఫోర్స్ సెక్రటరీ ట్రాయ్ మీంక్ బహిరంగంగా అంగీకరించిన మరుసటి రోజే చైనా ఈ విధంగా స్పందించింది. తమ బలగాలపై జరిగే శత్రు దాడులను తిప్పికొట్టేందుకే ఈ ఆయుధాలను మోహరించినట్లు ఆయన వెల్లడించారు. అయితే, ఇవి ఎలాంటి ఆయుధాలు, వాటి సామర్థ్యాలేమిటనే వివరాలను మాత్రం ఆయన బహిర్గతం చేయలేదు. ఆ వివరాలు వెల్లడిస్తే వాటి వ్యూహాత్మక ప్రాధాన్యత దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. “అంతరిక్షాన్ని కేవలం శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలి. దానిని యుద్ధ క్షేత్రంగా మార్చే ఏ ప్రయత్నాన్నైనా చైనా వ్యతిరేకిస్తుంది. స్పేస్‌లో ఆయుధ పోటీని మేం నిరోధిస్తాం. అమెరికా తన సైనిక కార్యకలాపాలను నిలిపివేసి, ప్రపంచ వ్యూహాత్మక స్థిరత్వాన్ని కాపాడాలి” అని చైనా తన ప్రకటనలో స్పష్టం చేసింది. 1967 నాటి అంతరిక్ష ఒప్పందం ప్రకారం రోదసిలో అణుబాంబులు వంటి సామూహిక విధ్వంసక ఆయుధాల వినియోగాన్ని నిషేధించారు. అయితే, ఉపగ్రహాలను అడ్డుకునే సంప్రదాయ ఆయుధాలపై ఎటువంటి నిషేధం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన ‘గోల్డెన్ డోమ్’ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌లో భాగంగానే ఈ సైనిక విస్తరణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, చైనా, రష్యాలు కూడా ఇటువంటి కౌంటర్-స్పేస్ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుండటంతో, రోదసిలో కొత్త ఆయుధ పోటీ ప్రారంభమైందన్న ఆందోళనలు ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.

## పరస్పర సున్నితత్వం పాటించాలి

న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. “పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం” అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

## మోదీ మళ్లీ రాజీపడ్డారు

దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగిస్తున్న యూపీఐ చెల్లింపులపై కేంద్రం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు మార్గం సుగమం చేస్తోందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. రూ. 2 వేలకుపైబడిన వ్యాపారి యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించడం ద్వారా జీరో-చార్జీ విధానాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని అమెరికా చెల్లింపు సంస్థల ఒత్తిడితో ముడిపెట్టిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ‘యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించేందుకు ప్రభుత్వం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేస్తోంది. రూ. 2 వేలకుపైబడిన వ్యాపార సంబంధిత యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశం ఉంది. యూపీఐ లావాదేవీల పరిమాణంలో రూ. 2వేలకు పైబడిన చెల్లింపులు కేవలం ఐదు మాత్రమే ఉన్నాయి. అయితే విలువ పరంగా చూస్తే ఇవే దాదాపు 65 శాతం వరకు ఉంటాయి. వినియోగదారుల నుండి ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. కానీ కస్టమర్ల నుంచి నేరుగా ఎలాంటి యూపీఐ ఫీజు వసూలు చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. అయితే దుకాణదారులపై విధించే చార్జీలను ఎవరు భరిస్తారు? అవి వస్తువుల ధరల్లోకి చేరి చివరకు వినియోగదారుల జేబు నుంచే బయటకు వస్తాయి’ అని రాహుల్ గాంధీ అన్నారు.

**అమెరికా కంపెనీల ఒత్తిడే కారణమా?**

భారత్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న జీరో ఎండీఆర్? విధానంపై అమెరికాకు చెందిన చెల్లింపు సంస్థలు చాలాకాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపీఐ ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు వ్యాపారుల నుంచి ఎండీఆర్ వసూలు చేయకపోవడం వల్ల చెల్లింపు సంస్థలకు ఆదాయ అవకాశాలు పరిమితమవుతున్నాయన్న వాదనలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తీసుకున్న చర్యలు, గతంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేస్తున్నాయని రాహుల్ అన్నారు. అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ మరోసారి లొంగిపోయారని వ్యాఖ్యలు చేశారు.

**కేంద్రంపై ఖర్గే ఫైర్**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా మార్గం సుగమం చేస్తోందని ఆరోపించారు. రూ. 2 వేల వరకు జరిగే యూపీఐ లావాదేవీలకు మాత్రమే చార్జీలు ఉండవని పరిమితి విధించడం ద్వారా భవిష్యత్తులో పెద్ద మొత్తాల డిజిటల్ చెల్లింపులపై ఫీజులు విధించే అవకాశం కల్పించారని విమర్శించారు. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణంతో సామాన్యులపై ఆర్థిక భారం పెరిగిందని, ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపైనా అదనపు భారం మోపే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.

**పెద్ద నోట్ల రద్దును గుర్తు చేసిన ఖర్గే**

యూపీఐ చార్జీల అంశాన్ని పెద్ద నోట్ల రద్దుతో ముడిపెట్టి ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్దం క్రితం నోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఎదురైన పరిణామాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు.. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడమే ఆ నిర్ణయం వెనుక ఉద్దేశమని ప్రభుత్వం వివరించిందని గుర్తుచేశారు. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అప్పట్లో కేంద్రం చెప్పిందని తెలిపారు. అదే సమయంలో ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి యూపీఐపై ఎలాంటి పన్ను లేదా చార్జీలు విధించబోమని చెప్పినట్లు ఖర్గే గుర్తుచేశారు. అయితే తాజాగా రూ. 2 వేలకుపైబడిన లావాదేవీలకు సంబంధించి చార్జీల అంశం తెరపైకి రావడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**‘రానున్న కాలంలో ̄ాపి2ా చెల్లింపులకూ చార్జీలు?’**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ కూడా ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం విధించిన లావాదేవీ పరిమితిని భవిష్యత్తులో మరో నోటిఫికేషన్ ద్వారా మార్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పుడు రూ. 2 వేల పరిమితి ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో దీనిని మార్చి ఇతర రకాల యూపీఐ లావాదేవీలపైనా ఫీజులు విధించే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే సాధారణ యూపీఐ చెల్లింపులు కూడా భవిష్యత్తులో చార్జీల పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డిజిటల్ చెల్లింపుల రంగాన్ని అమెరికా కంపెనీలకు మరింత అనుకూలంగా మార్చేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారా అని నిలదీశారు. ప్రభుత్వం పారదర్శకత, నిజాయతీ విషయంలో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆయన విమర్శించారు. యూపీఐ వినియోగదారుల్లో అనవసరమైన ఆందోళనకు తావిచ్చేలా నిర్ణయాలు ఉండకూడదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రూ. 2వేలకు పైబడిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ ఛార్జీలపై త్వరలో బ్యాంకుల ప్యానెల్? ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ ప్యానెల్?లో యూపీఐ అండ్

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారం చూడండి
ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం.
22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి
ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ధరణి రక్షణ కవచం..**

ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని



కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళు _న్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులను రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.

**అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి..**

అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు.రాజకీయ వార్తలు చదవండి
అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. 'రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం' అని పేర్కొన్నారు.ల ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. 'సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

**22ఏ పై న్యాయ విచారణకు స్వాగతం..**

22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు' అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు.'పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నాం' అని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచారం చూడండి కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.

# నామినేటెడ్ పోస్టులలో సోషల్ ఇంజనీరింగ్


**హైదరాబాద్ :** తెలంగాణలో ఏడాదిపాటు కేబినెట్ విస్తరణ అంశం హాట్ టాపిక్‌గా ఉండేది. ఈ క్రమంలో మహమ్మద్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలను కొన్ని నెలల కిందట మంత్రి పదవులు వరించాయి. అయినా మరో ముగ్గురికి కేబినెట్ బెర్త్ ఇవ్వడానికి అవకాశం ఉండటంతో తెలంగాణలో కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది.తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి సుమారు 50 కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపనున్నారు. వారి నుంచి ఆమోదం లభిస్తే అధికారిక ప్రకటన వెలువడనుందని తెలిసిందే. 2024 జులైలో రెండేళ్ల పదవీకాలంతో నియమితులైన పలువురు నేతల పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగియగా, మరికొందరికి అవకాశాలు కల్పించారు. అయితే పదవులు పొందిన కొందరు నాయకులు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని పీసీసీ అంతర్గత సమీక్షలో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి మళ్లీ అవకాశం ఇవ్వకూడదని, పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నేతలకు ఛాన్స్ ఇచ్చేందుకు పీసీసీ, ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మరోసారి తమకే ఛాన్స్ ఇవ్వాలని ఆ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు.



కానీ పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు ఇవ్వాలని భావిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుతో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవులు కేటాయించాలని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కులగణన నివేదికల ఆధారంగా గతంలో పెద్దగా ప్రాతినిధ్యం దక్కని కులాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతల జాబితాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి తెప్పించుకుని వారికి అవకాశం కల్పిస్తామని పీసీసీ వర్గాలు తెలిపాయి. కాగా, జులైలో పదవీకాలం పూర్తయిన నిర్మలా జగ్గారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్, ఈరవత్రి అనిల్, బెల్లయ్య నాయక్, ప్రీతం, మల్‌రెడ్డి రాంరెడ్డి, నూతి శ్రీకాంత్ వంటి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంపై ప్రతిపాదనలు ఉన్నాయి. శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ రాకపోతే కనుక తిరిగి నామినేటెడ్ పదవి కన్ఫామ్ అని పార్టీలో వినిపిస్తోంది. పలువురు నాయకులు తొలిసారి పదవులు దక్కించుకోనున్నారు.

# ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో



పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

## ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వివరించారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం**

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, నెట్-జీరో సిటీగా ఉండబోతుందని పేర్కొన్నారు.

**15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నాం**

రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ ఉంటుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామని, అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5కు వివరించారు.

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

మార్గాలపై మంత్రులతో సీఎం చర్చించిన్నట్లు సమాచారం. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం. నేటి అసెంబ్లీ చర్చలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించేలా ఇప్పటికే వివిధ శాఖల నుంచి అందిన సమాచారం, 22-ఏ భూములకు సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. మంత్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటూ అసెంబ్లీలో ఇవ్వాల్సిన సమాధానంపై తుది కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 22-ఏ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన, భూ యజమానుల సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.
గతంలో 22ఏ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఏ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా రేపు సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఏ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది.
మొత్తంగా 22ఏ భూముల అంశంపై నేటి అసెంబ్లీ చర్చకు ముందే రేవంత్ రెడ్డి మంత్రులతో కసరత్తు చేసినట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను అన్వేషించిన్నట్లు తెలుస్తోంది.

# గులాబీ వైపు..దానం చూపు



**హైదరాబాద్ :** హైదరాబాద్ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలి ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న దానం, గడిచిన కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపైనే బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా కార్యక్రమంలో తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని ప్రోటోకాల్ రచ్చ చేయడం, అసెంబ్లీ సాక్షిగా తన స్నేహితుడు పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడటం రాజకీయ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి తోడు మాజీ సీఎం కేసీఆర్ పాలనను, ఆయన విజన్‌ను పొగుడుతూ కామెంట్లు చేయడం చూస్తుంటే.. దానం నాగేందర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరందుకుంది.కాంగ్రెస్‌లో చేరి తనకు దక్కిందేమీ లేదనే తీవ్ర తీవ్ర నైరాశ్యంలో దానం ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం జరిగింది. అయితే డిగ్రేడ్ ఇమేజ్, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ముప్పు కత్తిలా వేలాడుతుండటం, హైదరాబాద్ కాంగ్రెస్ రాజకీయాల్లో సొంత పార్టీ నేతల నుంచే వస్తున్న ఆధిపత్య పోరుతో దానం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్‌లో ఉండి సాధించేది ఏమీ లేకపోగా, నియోజకవర్గంలోనూ పట్టు కోల్పోయే ప్రమాదం ఉందనే భావనతోనే ఆయన తిరిగి పాత గూటికి వెళ్లేందుకు సంకేతాలు ఇస్తున్నారనే విశ్లేషణలు ఉన్నాయి.
అయితే, ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానం నాగేందర్‌ను మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తారా లేదా అనేది? 2023 ఎన్నికల తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ మొదటి వరుసలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వెళ్లగానే మరోలా మారిన నేతలను తిరిగి చేర్చుకుంటే పార్టీ క్యాడర్‌కు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనే ఆలోచన బీఆర్ఎస్ అధిష్ఠానంలో ఉంది. దానం లాయలిటీ పై కేసీఆర్‌కు ఏమాత్రం గురి లేకపోతే, ఆయనను కనీసం ఫార్మ్‌హౌస్‌లోకి కూడా రానివ్వరనే అభిప్రాయం ఉంది.మరో కోణంలో చూస్తే బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో బలమైన మాస్ లీడర్ల అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దానం నాగేందర్‌కు దశాబ్దాలుగా సొంత క్యాడర్ ఉంది. నగరంలో బీఆర్ఎస్ బలాన్ని నిలబెట్టుకోవడానికి, బిసి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా దానం సేవలు ఉపయోగపడతాయని గులాబీ దళం భావిస్తే ఆయనకు తలుపులు తెరిచే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేయడానికి దానం లాంటి నేత తిరుగుబాట పట్టడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా పెద్ద విజయం అవుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ దానం మళ్లీ పార్టీలోకి వస్తే, ఇన్నాళ్లూ ఆయనను విమర్శించిన స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆయనతో కలసి పనిచేస్తారా అనేది మరో సవాలు. కాంగ్రెస్‌లో ఇమడలేక, ప్రభుత్వ తీరుపై అసహనంతో ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ వైపు వంగి చూడటం హైదరాబాద్ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసీఆర్ మనసు కరిగి దానంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేక నమ్మకం లేని నేత అని పక్కన పెడతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.




# అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న 'అనకాపల్లి' చిత్రం!

భవ్య శ్రీ మూవీ మేకర్స్ మరియు నక్కిన నెరేటివ్స్ పతాకాలపై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అనకాపల్లి' సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో నటుడిగా, నిర్మాతగా ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మరియు కాండ్రేగుల నాయుడు కీలక పాత్రలు పోషిస్తూ నిర్మాణ బాధ్యతలు కూడా నిర్మించారు. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమాకు ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ, కథ మరియు స్క్రీన్‌ప్లే రూపకల్పనలో తన వంతు సహకారం అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టి సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితం అనకాపల్లి స్థానిక ప్రజల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రీమియర్ షోకు విశేషమైన స్పందన లభించింది. సినిమా చూసిన స్థానిక ప్రజలు చిత్ర యూనిట్‌కు బ్రహ్మరథం పట్టడంతో మేకర్స్‌లో జోష్ మరింత పెరిగింది. ఈ క్రమంలోనే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విడుదల చేసిన సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరిసిటీని రెట్టింపు చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ భాషలోనూ ఈ సినిమాను ఒకేసారి భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలైన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి మరియు పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకువస్తున్నాయి. టెక్నికల్ పరంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కింది. మాయా.వి సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీకృష్ణ అట్లూరి ఎడిటర్‌గా వ్యవహరించారు. విజయవంతమైన డైరెక్టర్ త్రినాథరావు నక్కిన అందించిన కథ, స్క్రీన్‌ప్లే ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనుండగా, ఉదయ్ భాగవతుల అందించిన మాటలు ప్రత్యేక ఆకర్షణగా మారనున్నాయి. దేవ్ జండ్ సంగీతం సమకూరుస్తుండగా, అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లె వంటి ప్రముఖులు సాహిత్యమందించారు. శేఖర్ విజె, యష్ మాస్టర్, జిత్తు మాస్టర్ కొరియోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్పలతో పాటు త్రినాథ రావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాండ్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా సెత్రామరాజు మల్లెల, ప్రొడక్షన్ డిజైనర్‌గా రఘు కులకర్ణి వ్యవహరించారు. పీఆర్‌ఓగా సాయి సతీష్ మరియు మార్కెటింగ్‌గా స్టార్ సర్కిల్ వ్యవహరిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2న బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# విక్రమ్ కొత్త సినిమా 'పవర్ హౌస్' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల!



కోలీవుడ్ స్టార్ హీరో చీయన్ విక్రమ్ నటిస్తున్న తాజా చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వినాయక చవితి కానుకగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. విక్రమ్ కెరీర్‌లో 63వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి 'పవర్ హౌస్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఇరు ముగన్' వంటి సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ హైప్ ఏర్పడింది. విడుదలైన టైటిల్ ప్రోమో చాలా ఆసక్తికరంగా సాగింది. ఇందులో విక్రమ్ ఒక సాధారణ వెడ్డింగ్ క్యాటరర్‌గా తన కుటుంబంతో సరదాగా కనిపిస్తూనే, మరోవైపు తనలోని డార్క్ అండ్ వయొలెంట్ షేడ్‌ను చూపించి ఆకట్టుకున్నారు. స్టోరేజ్ రూమ్‌లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి కట్టేసి ఉండడం ఈ టీజర్‌లోని ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో ఊర్వశి, విటీవీ గణేష్, రియా షిబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈ టైటిల్ ప్రోమోను బట్టి సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే తెలుగు వెర్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా రానున్నాయి.

## ఏషనాగుల సాంగ్.. పుష్ప, దేవర రికార్డ్స్ బ్రేక్..!




నాని హీరోగా వస్తోన్న మాస్ యాక్షన్ మూవీ ది ప్యారడైజ్. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే ప్రమోషన్లతో దూసుకెళ్తున్నారు మేకర్స్. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్ అభిమానులు ఓ ఊపు ఊపేస్తున్నాయి. ఇటీవల రిలీజైన ఫోక్ సాంగ్ ఏషనాగుల ఏకంగా పూనకాలు తెప్పిస్తోంది. ఈ మూవీ యూట్యూబ్‌లో రికార్డులు తిరగరాస్తోంది. తాజాగా ఈ సాంగ్ మరో రికార్డ్ సొంతం చేసుకుంది. విడుదలైన కేవలం 17 రోజుల్లోనే 100 మిలియన్ వ్యూస్ సాధించిన పాటగా నిలిచింది. సింగిల్ లాంగ్వేజ్‌లో అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న టాలీవుడ్ సాంగ్‌గా రికార్డ్ సృష్టించింది. ఇదే క్రమంలో పుష్ప మూవీలోని ఊ అంటావా మావా, దేవర సినిమాలోని చుట్టమల్లే పేరిట ఉన్న రికార్డులను అధిగమించింది. కాగా.. ఈ మూవీకి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.

# విడుదలకి సిద్ధమైన 'మిస్సింగ్ మేఘన'.. వైభవంగా ప్రీ రిలీజ్ వేడుక!



టాలీవుడ్ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం "మిస్సింగ్ మేఘన". ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహించారు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో సినిమాకు సంబంధించిన విశేషాలను చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా పంచుకుంది. ముందుగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ, తన స్నేహితుడైన వాసు (వాచస్పతి) దర్శకత్వంలో నరేష్ బాబు నిర్మాతగా వస్తున్న ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ, ఫస్ట్ కాపీస్ బ్యానరే తనకు గుర్తింపునిచ్చిందని, అదే బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమాను ప్రేక్షకులందరూ సెప్టెంబర్ 18న థియేటర్లలో తిలకించి విజయవంతం చేయాలని కోరారు. సింగర్ సాకేత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు మరియు విజువల్స్ అద్భుతంగా వచ్చాయని, సినిమాకు సపోర్ట్ చేస్తున్న పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, దర్శకుడు వాచస్పతి ఒక మంచి కుటుంబ కథను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే జోనర్స్ తో ఎంతో ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించారని ప్రశంసించారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ చిత్రానికి పనిచేయడం ఒక చక్కని అనుభూతినిచ్చిందని, బెక్కం వేణుగోపాల్ సహకారంతో మంచి పాటలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ సినిమాను తాను చూశానని, చాలా ఇంట్రెస్టింగ్ గా ఉండటంతో తాను కూడా సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చానని చెప్పారు. అంకిత్, రామ్ కార్తీక్ ల నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, కథే ఈ చిత్ర విజలానికి ప్రధాన బలమని, టీమ్ అందరి సపోర్ట్ తో ఈ సినిమాను అద్భుతమైన ప్రమోషన్స్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, తన తొలి చిత్రం నుంచి తనకు మద్దతుగా నిలుస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో సంగీతం, పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని, బెక్కం వేణుగోపాల్ మరియు ముఖ్య అతిథి దామోదర్ ప్రసాద్ అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు.




# బాక్సాఫీస్ వద్ద 'మండాడి' మేనియా..

## 5 రోజుల్లో రూ.65 కోట్లు.. ఓటీటీ డీల్‌తో నిర్మాతకు జాక్‌పాట్!

తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన ఈ చిత్రం, విడుదలై కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.65 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. బోట్ రేసింగ్ నేపథ్యంతో సాగే వినూత్న కథాంశం, అద్భుతమైన యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులను థియేటర్లకు క్యూ కట్టేలా చేస్తున్నాయి.ఘుఅస్త్రఘుస్త్రవ =వంశీబతీఎవం అయితే ఈ సినిమా కమర్షియల్ విజయంతో పాటు, దీని డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన న్యూస్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రూ.45 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. అయితే, ఈ డీల్ వెనుక ఒక ఆసక్తికరమైన బాక్సాఫీస్ లింక్ ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట నిర్మాత ఎల్రెడ్ కుమార్ రూ.25 కోట్లు డిమాండ్ చేయగా, నెట్‌ఫ్లిక్స్ రూ.15 కోట్లు మాత్రమే ఇవ్వడానికి ముందుకొచ్చింది. దీంతో ఇరువర్గాల మధ్య ఒక వినూత్న షరతుతో కూడిన ఒప్పందం కుదిరింది. సినిమా వసూళ్ల ఆధారంగా పారితోషికం పెరిగేలా ప్లాన్ చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా రూ.50 కోట్లు దాటితే రూ.30 కోట్లు, అలాగే రూ.60 కోట్ల నుంచి రూ.80 కోట్ల మధ్య వసూలు చేస్తే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.65 కోట్ల మార్క్‌ను అందుకోవడంతో, నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టిన బడ్జెట్‌లో సగానికి పైగా కేవలం ఓటీటీ హక్కుల ద్వారానే వెనక్కి వస్తుండటంతో నిర్మాతకు ఇది అసలు సిసలు జాక్‌పాట్ అని చెప్పవచ్చు. ఇదే జోరు కొనసాగితే 'మండాడి' త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512